RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 30 మే 2026 శనివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:305

# సమగ్ర సంక్షేమ కార్డును రూపొందించాలి



హైదరాబాద్ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా సమగ్ర సంక్షేమ కార్డును రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వార ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు.తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని,అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తో పాటు ఇతర ఉన్నతాధికారుల సమీక్షలో ముఖ్యమంత్రి ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ విధానం అనుసరించడం వల్ల నిజమైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని,అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు,ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు.ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, బీమా పథకాలు, ప్రభుత్వం తీసుకొస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు.ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ జరగాలని సూచించారు. ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని,వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డుతో లింక్ చేయాలని చెప్పారు.

## నిమ్స్ లో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య సేవలు




వార్తా 3 లో

## మద్దతు ధరకే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్ మద్దతు ధరకే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅకాల వర్షాలతో పలుచోట్ల ధాన్యం తడిసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గార్లపాడులో మాట్లాడుతూ. మద్దతు ధరకే తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేశామన్నారు. ప్రభుత్వంపై బురదచల్లేందుకే ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 9,214 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని ఎం ఎస్ పి ధరకే కొనుగోలు చేశామని, రైతులు కన్నీళ్లు పెట్టకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

## శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు

### మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాసారు. తెలంగాణలో ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ జిల్లాలలో సింగరేణి కాలరీస్ ద్వారా బొగ్గు తవ్వకం కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. దేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా అర్హత కలిగిన మైనింగ్ ఇంజనీర్లకు డిమాండ్ పెరుగుతోందిఅయితే,ముఖ్యంగా ప్రభుత్వ సంస్థలలో బి.టెక్ మైనింగ్ ఇంజనీరింగ్ చదవడానికి అవకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన చాలా మంది విద్యార్థులు, ఆసక్తి మరియు సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రైవేట్ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో అధిక ఫీజుల కారణంగా ఈ కోర్సును చదవలేకపోతున్నారు.ఈ ప్రాంతం బొగ్గు గనుల ప్రాంతంలో ఉండటం మరియు గనుల పరిశ్రమలకు సమీపంలో ఉండటం వలన, శాతావాహన విశ్వవిద్యాలయం పరిధిలో హుస్నాబాద్ పట్టణంలో కొత్తగా స్థాపించబడిన ఈ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మైనింగ్ ఇంజనీరింగ్ ను ప్రవేశపెట్టడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.పై విషయాల దృష్ట్యా హుస్నాబాద్‌లోని శాతావాహన యూనివర్సిటీ కాలేజీలో బి.టెక్ మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సును ప్రవేశపెట్టడాన్ని,అలాగే అవసరమైన సిబ్బందిని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్న.

## రిజర్వ్ చేసిన కేసులకు 3 నెలల్లో తీర్పు



న్యూఢిల్లీ, మే 30, (న్యూస్ పల్స్) హైకోర్టుల తీర్పుల్లో జాప్యాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రిజర్వ్ చేసిన కేసుల తీర్పులను3నెలల్లోపే వెలువరించాలని హైకోర్టులకు సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.ఒకవేళ 3 నెలలు దాటితే ఈ కేసును సుప్రీంకోర్టు, సీజేఐ దృష్టికి తీసుకు రావాలని ఆదేశించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విపిన్ పంచోలి, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం రాష్ట్ర హైకోర్టులకుపలుమార్గదర్శకాలుజారీ చేసింది

## తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్‌రైస్ మిల్లులకు తరలిస్తాం మంత్రి ఉత్తమ్‌పెద్దపల్లి జిల్లాలో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష జరిపారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని చెప్పారు. ఆ ధాన్యాన్ని బాయిల్డ్‌రైస్ మిల్లులకు తరలిస్తామని వెల్లడించారు. తడిసిన ధాన్యం వల్ల మిల్లర్లకు నష్టం ఉంటే దానిపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. చివరిగింజ వరకూ ధాన్యం కొనుగోళ్లు చేస్తామని,ఇసుక లారీలను ధాన్యం తరలించేందుకు వినియోగించాలని ఆదేశించారు.

## కర్ణాటక సీఎంగా శివకుమార్



న్యూఢిల్లీ, మే 30, (న్యూస్ పల్స్)కర్ణాటక రాజకీయాల్లో ప్రస్తుతం వినిపిస్తున్న పేరు డీకే శివకుమార్. డిప్యూటీ సీఎంకే ఉన్న ఆయన మరికొన్ని రోజుల్లో కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇదివరకే సీఎం సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్ చంద్ గెహ్లాద్ ఆమోదించారు. దాంతో శివకుమార్ సీఎం పదవికి లైన్ క్లియర్ అయింది. దాదాపు మూడేళ్లుగా సీఎం పదవి కోసం డీకే శివకుమార్ ఎదురు చూస్తున్నారు. సిద్ధరామయ్య తరువాత కర్ణాటక కొత్త సీఎం శివకుమార్ అంటూ ఏర్పాట్లు చకాచకా జరుగుతున్నాయి. అదే సమయంలో డీకే శివకుమార్ ఆస్తులు, కార్ల వివరాలు, లగ్జరీ విషయాలపై ప్రజలు సెర్చ్ చేస్తున్నారు. ప్రజలు కేవలం ఆయన రాజకీయాల గురించే కాకుండా, ఆయన లైఫ్ స్టైల్, కార్ కలెక్షన్ గురించి వివరాలు బయటకు వస్తున్నాయి. శివకుమార్ ఆస్తుల విలువ రూ.1400 కోట్ల రూపాయల కంటే ఎక్కువ అని తెలుస్తోంది.

డీకే శివకుమార్ దగ్గర ఏ కారు ఉంది?

కాబోయే సీఎం డీకే శివకుమార్ దేశంలోని అత్యంత ధనిక రాజకీయ నేతలలో ఒకరు. సమాచారం ప్రకారం, ఆయనకు సుమారు 1,414 కోట్ల రూపాయల ఆస్తి ఉంది. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏంటంటే, ఇంత భారీ ఆస్తి ఉన్నప్పటికీ ఆయన వద్ద కేవలం ఒకే ఒక్క కారు ఉంది. ఆయన 2002 మోడల్‌కు చెందిన టొయోటా క్వాలిస్ ాజుఎ వాడుతున్నారు. ఈ వాహనం విలువ దాదాపు 8.35 లక్షల రూపాయలుగా ఉంది. కోట్ల రూపాయల ఆస్తి ఉన్నప్పటికీ నేటికీ తన పాత కారును భద్రంగా దాచుకున్నారనే విషయం తెలిసి రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 4 లో

## అమెరికా, ఇరాన్ మధ్య మహా ఒప్పందం ఖరారు!

### డొనాల్డ్ ట్రంప్ సంతకంపై ఉత్కంఠ

న్యూఢిల్లీ, మే 30, (న్యూస్ పల్స్) పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల మధ్య అమెరికా, ఇరాన్‌లు 60 రోజుల పాటు కాల్పుల విరమణను పొడిగించే ఒప్పందానికి అంగీకరించాయి. అయితే, ఈ అవగాహన ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ట్రంప్ ఓకే చేస్తే.. మరో 2 నెలలపాటు సీజ్ ఫైర్ కొనసాగుతుందని, పరిస్థితుల్లో కొంత మార్పు ఉంటుందని పలు దేశాలు భావిస్తున్నాయి.

అమెరికా– ఇరాన్ మధ్య ఒప్పందం కుదురుతుందా?

న్యూస్ ఏజెన్సీ ంఈఖ వర్గాల సమాచారం ప్రకారం.. అమెరికా– ఇరాన్ కాల్పుల విరమణను పొడిగించడంతో పాటు ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు ప్రారంభించడానికి అంగీకరించాయి. ంచీఖోూ నివేదిక ప్రకారం, ఇరాన్‌లో కూడా ఈ ఒప్పందం ముసాయిదాపై చర్చలు మొదలయ్యాయి. అమెరికా, ఇరాన్ అధినేతలు ఈ ఒప్పందంపై సంతకాలు చేయాల్సి ఉంటుంది.అమెరికా, ఇరాన్ మధ్య ప్రతిపాదిత ఈ అవగాహన ఒప్పందం గురించి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు తెలియజేశామని, అయితే ఆయన ఇంకా దీనిపై సంతకం చేయలేదని అమెరికా అధికారి ఒకరు తెలిపారు. ఈ తాజా ఒప్పందంపై సంతకం చేయాలా.. వద్దా అని ఆలోచించుకోవడానికి తనకు కొన్ని రోజులు కావాలని ట్రంప్ ట్విస్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధిలో టోల్ వసూలు తాత్కాలికంగా నిలిపివేస్తారన్న వార్త పలు దేశాలకు ఊరట కలిగిస్తోంది. ఈ 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందంలో హర్మూజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలు సజావుగా జరగాలని పేర్కొన్నారు. అంటే, ఈ ఒప్పందం కుదిరితే, ఈ కీలకమైన జలమార్గం ద్వారా వెళ్లే నౌకలపై ఇరాన్ టోల్ వసూలు చేసే అవకాశం ఉండదు. హర్మూజ్ జలసంధిపై ఎవరూ హక్కులు పొందలేరని లేదా బెదిరించలేరని ఒక అమెరికా అధికారి తెలిపారు. దీంతో పాటు, ఇరాన్ 30 రోజుల్లోపు ఈ జలమార్గంలో పేల్చివేయడానికి ఫిక్స్ చేసిన అన్ని మైన్‌లను తొలగించాలి.తాజా ఒప్పందం ప్రకారం, ఇరాన్ చమురును విక్రయించడానికి వీలుగా అమెరికా కొన్ని ఆంక్షలను సడలించేందుకు సిద్ధంగా ఉంది. ఒప్పందంలో ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకూడదనే కండీషన్ కూడా ఉంటుంది. కాల్పుల విరమణ సమయంలో, ఇరాన్ సుసంపన్న యురేనియంను ఎలా వెలికితీయాలనే దానిపై ఇరుపక్షాలు చర్చించి నిర్ణయిస్తాయి. దీంతో పాటు, ఇరాన్‌కు సంబంధించి విదేశాల్లో ఫ్రీజ్ చేసిన డబ్బును విడుదల చేయాలని కండీషన్ పెట్టారు. దాడులు చేస్తూ ఆత్మరక్షణ అంటున్న అమెరికాపశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత పెంచుతూ, అమెరికా సైన్యం బుధవారం అర్ధరాత్రి మెరుపు దాడులు నిర్వహించింది. హర్మూజ్ జలసంధి సమీపంలో అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ప్రయోగించిన 4నాలుగు వన్‌వే అటాక్ డ్రోన్లను అమెరికా సెంట్రల్ కమాండ్ దళాలు గాలిలోనే అడ్డుకుని విజయవంతంగా ధ్వంసం చేశాయి. దీనికి కొనసాగింపుగా, అంతర్జాతీయంగా తీవ్ర సంచలనం సృష్టిస్తూ.. బందర్ అబ్బాస్ నౌకాశ్రయం సమీపంలోని ఇరాన్ నియంత్రణ కేంద్రమే లక్ష్యంగా అమెరికా క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ వ్యూహాత్మక గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌పై జరిగిన దాడి కారణంగా ఇరాన్ ప్రయోగించాలనుకున్న ఐదో డ్రోన్ చర్యను కూడా అమెరికా సమర్థవంతంగా అడ్డుకుందని తెలుస్తోంది.

ప్రజాబలం

30 మే 2026 శనివారం

# అమెరికాకు భారత్ స్వీట్ వార్నింగ్

అమెరికా ముందు వంగిపోయాడు. అమెరికా ముందు లొంగిపోయాడు. అమెరికా చెబితే భయపడిపోయాడు.. ఇదిగో ఇలా సాగిపోతుంటాయి నరేంద్ర మోడీ గురించి రాహుల్ గాంధీ చేసే విమర్శలు. కానీ రాహుల్ గాంధీ.. మిగతా ప్రతిపక్ష పార్టీల నాయకులు తెలుసుకోవాల్సింది ఒకటుంది. ఈ దేశానికి ప్రధానమంత్రి అయిన తర్వాత నరేంద్ర మోడీ విదేశాంగ విధానంలో సరికొత్త మార్పులు తీసుకొచ్చారు. భారత్ అంటే చాలు తల ఎగిరిసే దేశాలను సైతం కాళ్ళ కిందికి తెచ్చుకున్నారు. అందువల్లే అది నచ్చని రాహుల్ గాంధీ.. ఇంకా మిగతా నాయకులు నరేంద్ర మోడీ మీద విమర్శలు చేస్తుంటారుఅమెరికా విదేశాంగ శాఖ మంత్రి రూబీయో ఇండియాకు వచ్చారు. ఇక్కడ రెండు రోజులపాటు ఉన్నారు. రకరకాల సమావేశాలలో పాల్గొన్నారు. కనీసం ఆయనకు ఇండియన్ గవర్నమెంట్ మామూలు వెల్కమ్ కూడా చెప్పలేదు. సిఐ స్థాయి పోలీసు అధికారులతో ఆయనకు వెల్కమ్ చెప్పించింది. ప్రధానమంత్రి వెళ్లలేదు. విదేశాంగ శాఖ మంత్రి కూడా వెళ్లలేదు. ఆ శాఖలో పనిచేసే అధికారులు కూడా వెళ్లలేదు. కేవలం అమెరికా దౌత్య విభాగంలో పనిచేసే వారు మాత్రమే వెళ్లారు. రూబియోకు స్వాగతం పలికారు.భారతదేశం నుంచి వచ్చిన ఈ నిరసనను అమెరికా అంచనా వేయలేదు. రూబియో అయితే అలానే షాక్ లో ఉండిపోయాడు.. పైగా రూబియో కు ఇండియన్ ఫారిన్ మినిస్టర్ జై శంకర్ కూడా గట్టిగా కౌంటర్ ఇచ్చాడు.. వెనిజులా నుంచి మొదలు పెడితే రష్యా వరకు ప్రపంచంలో ఎక్కడ తక్కువ ధరలో చమురు లభిస్తే అక్కడ కొంటాం. ప్రతి దేశంతో బలమైన దౌత్య సంబంధాలను కొనసాగిస్తాం. మా మీద పెత్తనం సాగిస్తే అంత గట్టిగా బదులు చెబుతామని" జై శంకర్ చెప్పడంతో రూబియో కు చెమటలు పట్టాయి. చివరికి మన దేశాన్ని వీడి అమెరికాకు వెళ్తున్న సమయంలో కూడా ఆయనకు ఘనమైన వీడ్కోలు లభించలేదు. వీడ్కోలు సమయంలో కూడా సిఐ స్థాయి అధికారితోనే భారత్ సెండాఫ్ ఇచ్చింది. కనీసం మన దేశంలో ఉన్నప్పుడు కూడా చెప్పుకునే స్థాయిలో గౌరవ మర్యాదలు ఇవ్వలేదు భారత్. ఇటీవల కాలంలో ట్రంప్ భారత్ మీద రకరకాల వ్యాఖ్యలు చేశాడు. అందువల్లే భారత్ ఇలా రివెంజ్ తీర్చుకుంది. సింపుల్గా చెప్పాలంటే.. ఇప్పుడు అమెరికా పాకిస్తాన్ కు వంత పాడుతోంది. అమెరికా చరిత్రలో పాకిస్తాన్ ఫేవర్ గా ఉన్న ట్రంప్ లాంటి అధ్యక్షుడిని ఇంతవరకు ప్రపంచం చూడలేదు. ఆ మధ్య మునీర్ పాకిస్తాన్ వెళ్ళాడు. ఏవో రంగురాళ్ల బాక్సులు ఇచ్చాడు. దానికి ట్రంప్ ఆనందం వ్యక్తం చేశాడు. ఇంకేముంది పాకిస్తాన్లో పెట్టుబడులు పెడతాం.. భారీగా తవ్వకాలు జరుపుతాం అని ప్రకటనలు చేశాడు. కానీ ఇంతవరకు ఊదు కాలింది లేదు. పీరి లేచింది లేదు.ఇదే అమెరికా ఇప్పుడు భారత్ మీద రకరకాలుగా మాట్లాడుతోంది. అమెరికాలో భారత్ నుంచి వచ్చిన వారు అక్రమంగా ఉంటున్నారని.. అమెరికా దేశస్థులకు ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని.. చీప్ లేబర్గా పనిచేస్తున్నారని.. ఇలా రకరకాల విమర్శలు చేస్తున్నారు . ఆమధ్య అమెరికాలో ఒక రాష్ట్రానికి సంబంధించిన సేనేటర్ ఏకంగా చిలుకూరు బాలాజీ ఆలయం గురించి లేకి వ్యాఖ్యలు చేశాడు. అమెరికా వీసాల కోసం గుడికి వెళ్లి రకరకాల పనులు చేస్తారని.. చివరికి బ్లాక్ మ్యాజిక్ కూడా చేపడతారని మండిపడ్డాడు. దీనిపై మన దేశ వ్యాప్తంగా సోషల్ మీడియాలో విపరీతమైన విమర్శలు వచ్చాయి. ఇది కేవలం ఎగ్జాంపుల్ మాత్రమే.అప్పట్లో ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడు అయినప్పుడు.. అమెరికాలో స్థిరపడిన భారతీయుల ఓట్ల కోసం ట్రంప్ ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేయాలో అన్ని రకాలుగా చేశాడు. నరేంద్ర మోడీని అమెరికాకు పిలిపించుకొని హౌడీ మోడీ అనే ప్రోగ్రాం నిర్వహించాడు. దానికంటే ముందు ఇంకా రకరకాల కార్యక్రమాలు జరిపాడు. అటువంటి ట్రంప్ ఇప్పుడు భారత్ అంటేనే మండిపడుతున్నాడు. మధ్యమధ్యలో రంగస్థల నాటక కళాకారుడిగా మోడీ అంటే ఇష్టం.. మోడీ నాకు దగ్గర స్నేహితుడు.. భారత్ అంటే ప్రేమ అంటూ కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నాడు. కానీ వాస్తవంలో మాత్రం వేరే ఉంది.అమెరికాలో స్థిరపడిన భారతీయుల మీద ట్రంప్ ప్రభుత్వం మొదటి నుంచి కూడా ఒక రకమైన నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుంది. ఇక రెండోసారి ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత అది మరింత పెరిగింది. ఇటీవల రూబియో ఇండియాకు వచ్చి విలేకరుల సమావేశంలో మాట్లాడింది. ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు తమకు అమెరికానే ఫస్ట్ ఛాయిస్ అంటూ వ్యాఖ్యానించింది. అక్కడే మన విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ కూడా ఉన్నారు. ఆయన సమయం రాగానే.. సాలిడ్ కౌంటర్ ఇచ్చాడు. మీకు అమెరికా ఫస్ట్ అయితే.. మాకు ఇండియా ఫస్ట్ అంటూ ఓపెన్ గానే కామెంట్ చేశాడు. దీనికి రూబియో ఒకసారిగా షాక్ అయ్యారు. జై శంకర్ నుంచి ఇటువంటి కౌంటర్ వస్తుందని ఊహించలేదు. వాస్తవానికి జై శంకర్ ఫారిన్ ఎఫైర్స్ మినిస్ట్రీ అయిన తర్వాత ఇండియా రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఫారిన్ పాలసీలు సరికొత్తగా రూపుదిద్దుకుంటున్నాయి. ముఖ్యంగా అమెరికా విషయంలో భారత్ ఏ మాత్రం తగ్గడం లేదు. తాజా పరిణామం కూడా దానిని నిరూపించింది. జై శంకర్ సాలిడ్ కౌంటర్ ఇవ్వడంతో అమెరికాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది.ఇటీవల గ్రీన్ కార్డ్ విషయంలో కూడా అమెరికా లేనిపోని షరతులు విధించింది. దీంతో అమెరికా నిపుణులు నెత్తినోరు మొత్తుకుంటున్నారు. గ్రీన్ కార్డుల విషయంలో అమెరికా ఇలాంటి విధానాలకు పాల్పడతాయి వైద్యరగం నుంచి మొదలు పెడితే టెక్నాలజీ వరకు నిపుణులు మొత్తం స్వదేశాలకు వెళ్ళిపోతే అప్పుడు అమెరికా పరిస్థితి బిచ్చం ఎత్తుకునే స్థాయికి దిగజారుతుంది. అదే గనుక జరిగితే అమెరికా ప్రపంచ ఆర్థిక శక్తి జాబితా నుంచి పక్కకు తప్పుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇప్పటికే చైనా సవాల్ విసురుతోంది. తయారీ రంగంలో సూపర్ శక్తిగా ఎదిగింది. ఇదే విషయాన్ని ఇటీవల ట్రంప్ కూడా ప్రస్తావించారు. ఇప్పుడు ట్రంప్ వ్యవహరిస్తున్న శైలి కూడా ఎలా ఉందంటే బస్మాసుర హస్తం లాగా ఉంది. అతడి ధోరణి ఇలానే కొనసాగితే అమెరికాను ఎవడూ నాశనం చేయాల్సిన అవసరం లేదు.ఇప్పట్లో ట్రంప్ ఇండియా జోలికి రాడు. ఇండియా గురించి మాట్లాడలేదు.. ఇటీవల చైనా టూర్ కు వెళ్ళినప్పుడు కూడా అమెరికా అధినేత ట్రంప్ కు ఈ స్థాయిలో పరాభవం ఎదురు కాలేదు. ఇప్పటికైనా ఇండియా గురించి ట్రంప్ తెలుసుకుంటే మంచిది. అన్నిటికంటే ముఖ్యంగా చెత్త వాగుడు మానేస్తే మరింత మంచిది.

# అసంఘటిత రంగాల్లో పనిచేసే మహిళలకు జీతంతో కూడిన 6 నెలల ప్రసూతి సెలవులు

## చదువుకునే అమ్మాయిలకు ప్రతినెలా మూడు రోజులపాటు పీరియడ్స్ సెలవులు

## కేరళ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం



తిరువనంతపురం మే 29 :కేరళలో చదువుకునే అమ్మాయిలకు ప్రతినెలా మూడు రోజులపాటు పీరియడ్స్ (రుతుక్రమం)? సెలవులు ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే అసంఘటిత రంగాల్లో పనిచేసే మహిళలకు జీతంతో కూడిన 6 నెలల ప్రసూతి (మెటర్నిటీ) సెలవులు అమలు చేయాలని నిశ్చయించింది.

కేరళ 16వ అసెంబ్లీ మొదటి సమావేశాల సమయంలో ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్? ప్రసంగిస్తూ కీలక విషయాలు వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన వీడీ సతీశన్? ప్రభుత్వం రాష్ట్ర అసలు ఆర్థిక పరిస్థితిని ప్రజల ముందు ఉంచుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం త్వరలోనే పూర్తి వివరాలతో కూడిన ఒక శ్వేతపత్రం విడుదల చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థినులకు ప్రతి నెలా 3 రోజుల రుతుక్రమ సెలవులు, అసంఘటిత రంగంలోని మహిళలకు 6 నెలల ప్రసూతి సెలవుల నిర్ణయాన్ని ప్రకటించారు.

### ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక నియామకాలు

ఎస్సీ, ఎస్టీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న ప్రభుత్వ శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నియామకాలు చేపడుతుందని గవర్నర్ తెలిపారు. దీని వల్ల గిరిజన భూ చట్టాలపై ఉన్న ఆందోళనలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు అవసరమైన భూచట్టాల్లో మార్పులు తెస్తామన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికకు ప్రాధాన్యత ఇస్తూ ఒక మీడియా సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

తడిసిన ధాన్యం సేకరణకు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

ఇప్పటి దాకా 80 శాతం సేకరణ పూర్తి

. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

. తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్





**రాజన్న సిరిసిల్ల జిల్లా/తంగళ్ళపల్లి, మే – 29(ప్రజాబలం ప్రతినిధి)**తడిసిన ధాన్యం సేకరణ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, తూకం వేసి తరలించడానికి సిద్ధంగా ఉన్న బస్తాల వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగి ఆరా తీశారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ సారి వరి దిగుబడి, కొనుగోలు కేంద్రాలకు రాక పెరిగిందని, జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 33 వేల 758 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటి దాకా 80 శాతం కొనుగోలు చేశామని తెలిపారు. డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలు ధాన్యం, గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేసేలా మండలాలకు ప్రత్యేక అధికారులు, అన్ లోడింగ్ వద్ద అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కొనుగోళ్ల ప్రక్రియ పై ప్రతి రోజు ఉదయం అన్ని శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేస్తూ.. కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లో కొంత వర్షం కురిసిందని, దీంతో తాను తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించానని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అపరల్ పార్క్, గోదాములకు తరలించి.. అక్కడ అన్ లోడింగ్ చేయిస్తున్నామని, హమాలీలకు నీరు, ఆహారం అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు

వర్షం కారణంగా తడిసిన ధాన్యం సేకరణ విషయంలో ఇబ్బందులు లేవని, రైతులు ఈ విషయంలో ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు. తూకం వేసి ఉన్న ధాన్యం బస్తాలను తరలించడానికి వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.

అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని, సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పరిశీలనలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఈదురుగాలుల బీభత్సం: యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ చర్యలు









**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 29 (ప్రజాబలం ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈదురుగాలుల బీభత్సానికి సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డుల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.39వ వార్డులో కూలిన ట్రాన్స్‌ఫార్మర్: ఎస్ఈ వేణుమాధవ్ పరిశీలన

పట్టణంలోని 39వ వార్డులో వీచిన బలమైన ఈదురు గాలులకు ఒక భారీ వృక్షం ఒక్కసారిగా విద్యుత్ స్తంభంపై విరిగిపడింది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో పాటు, దానికి ఉన్న 160 కెవిఎ భారీ ట్రాన్స్‌ఫార్మర్ కిందపడిపోయింది. దీంతో ఆ ప్రాంతంలో పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.విషయం తెలుసుకున్న ఎన్పీడీసీఎల్ ఎస్.ఈ. వేణుమాధవ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ప్రమాదం జరిగిన వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించాం. స్థానిక అన్ని వార్డులను పర్యవేక్షించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తాం." అని హామీ ఇచ్చారు. 18 ,19 వ వార్డులో కూడా ఈదురుగాలుల కారణంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చెట్ల కొమ్మలు విరిగి కరెంట్ తీగలపై పడటంతో పాటు, కొన్ని చోట్ల స్తంభాలు దెబ్బతిన్నాయి.

దీనిపై 18 ,19 వ వార్డు కౌన్సిలర్లు మెరుగు మంజుల– శ్రీనివాస్ , బోద్దుల శ్రీనివాస్ వెంటనే స్పందించి, వార్డులో పర్యటించారు. విద్యుత్ అంతరాయం కలిగిన ప్రాంతాలను, విరిగిపడిన చెట్లను వారు స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం విద్యుత్ శాఖ డి.ఈ. నాయిని అంజయ్య , అధికారులతో మాట్లాడి, దెబ్బతిన్న పాత స్తంభాల స్థానంలో కొత్త కరెంట్ పోల్స్ (స్తంభాలు) వేయించి, వాటిపై కొత్త లైన్లు అమర్చే పనులను వేగవంతం చేశారు. వార్డు లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్ లను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరగా కరెంట్ సరఫరా జరిగేలా ఆయన చర్యలు చేపట్టారు.పట్టణంలో విపత్తు సమయంలో ఎన్పీడీసీఎల్ , అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు సమన్వయంతో స్పందించి పనులు చేస్తుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కవర్లో శిశువు డెడ్బాడీ



కీసర మే 29 :మేడ్చల్ జిల్లా కీసర౹ూా పరిధిలోని నాగారం విజయపురి కాలనీలో నవజాత మగ శిశువు మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. ధోబీఘాట్ వద్ద తెలుపు రంగు కవర్లో శిశువును గుర్తించిన స్థానికులు డయల్-100కు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది శిశువు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కీసర౹ూాలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జూన్ 5 తరువాతే తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

హైద్రాబాద్ మే 29 :ఈసారి నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం కానుంది. జూన్ 4, 5 తేదీల్లో కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ ముందుగా అంచనా వేసినప్పటికీ దానికి భిన్నంగా రుతుపవనాల కదలికలు ఉన్నాయి. గతేడాది మే 24న కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు అప్పటి అంచనా కంటే 8 రోజులు ముందే ప్రవేశించాయి. 2025లో మే 26న తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి.



ఎల్నినో ప్రభావంతో

ఈ ఏడాది వానాకాలం కొంత ఆలస్యంగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం జూన్ ఐదో తేదీ తర్వాతే తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకుతాయని తెలుస్తోంది. భారతదేశ దక్షిణ ప్రాంతాన్ని ఈ నెల 25న తాకుతాయని వాతావరణ శాఖ తొలుత అంచనా వేసినా ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో రుతుపవనాల కదలికల్లో వేగం అధికంగా తగ్గింది.

శ్రీలంక వరకు వచ్చి--

ఇప్పటి వరకు హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో విస్తరిస్తూ వచ్చిన పవనాలు శ్రీలంక సగం వరకు వచ్చి ఆగిపోయాయి. ఈ ఏడాది వానాకాలంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే భారత వాతావరణ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. సాధారణంగా అయితే మే నెల చివరికల్లా తెలంగాణ రాష్ట్రాన్ని రుతుపవనాలు చేరుకోవాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో జూన్? 5వ తేదీ నుంచి 10వ తేదీ మధ్య రావొచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల వర్షాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు

నైరుతి రుతుపవనాల ఆలస్యం అలా ఉండగా జూన్? నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ అంచనా వేసింది. మధ్య, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్? జనరల్? డాక్టర్? మృత్యుంజయ్ అన్నారు.

## కాంగ్రెస్కు ఓటు వేసినందుకు రైతులు బాధపడుతున్నారు

## ఏలేటి మహేశ్వర్రెడ్డి



హైద్రాబాద్ మే 29 కాంగ్రెస్కు ఓటు వేసినందుకు రైతులు బాధపడుతున్నారని బీజేపీ శాసన పక్ష నేత ఏలేటి మహేశ్వర్రెడ్డి అన్నారు. తమ యాత్రలో వెళ్లినచోట 80 శాతం ధాన్యం కుప్పలు ఉన్నాయని, మేం వెళ్లాక కుప్పలు తరలించారని ఎద్దేవా చేశారు. నెల రోజులు ఆలస్యంగా ధాన్యం సేకరణ ప్రారంభించారని, అందుకే ఈ సమస్యలు వచ్చాయని మండిపడ్డారు. బీజేపీ రంగంలోకి దిగాకే మంత్రులు ధాన్యం సేకరణపై సమీక్ష చేశారన్నారు. పంట పండించడం కంటే... అమ్ముకోవడానికే ఇబ్బంది పడుతున్నట్లు రైతులు చెబుతున్నారని ఏలేటి తెలిపారు.

## హైకోర్టు న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్ హత్య కేసులో ఏడుగురి అరెస్ట్

## హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్



హైకోర్టు సీనియర్ న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్? హత్య కేసులో ఏడుగురిని అరెస్ట్ చేసినట్లుహైదరాబాద్? సీపీ వీసీ సజ్జనార్.తెలిపారుహైకోర్టు సీనియర్? న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్? గత వారం హైదరాబాద్?లో దారుణ హత్యకు గురయ్యారు. ఉదయం సమయంలో కారుతో ఢీకొట్టి దుండగులు హత్య చేశారు. సీసీ కెమెరా వీడియోల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. న్యాయవాది దినచర్యపై నిరంతరం నిఘా పెట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. న్యాయవాది హత్యపై ఆయన కుమారుడు ఫరాన్ష్ తీవ్ర ఆరోపణలు చేశారు. దశాబ్దాలుగా వక్ఫ్ బోర్డు ఆస్తుల రక్షణ కోసం చేస్తున్న పోరాటాలే హత్యకు కారణమని ఆరోపించారు. తాజాగా ఈ కేసులో పోలీసులు కీలక పురోగతిని సాధించారు. ఈ హత్య కేసులో ఏడుగురు నిందితులను హైదరాబాద్? పోలీసులు అరెస్ట్? చేశారు. హైదరాబాద్? సీపీ వీసీ సజ్జనార్ నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి, హత్యకు కారణాలు, కుట్రకోణానికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తున్నారు. బంజారాహిల్స్ ఐసీసీసీ కార్యాలయంలో మీడియా సమావేశం ప్రత్యక్షప్రసారం.

# నిమ్స్ లో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య సేవలు

## రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే పరీక్ష ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితం చేయనున్నారు.

హైద్రాబాద్ మే 29 :హైదరాబాద్లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో అత్యాధునిక వైద్య సేవల విస్తరణ వేగం అందుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. దిల్లీ ఎయిమ్స్? స్థాయిలో నిమ్స్? సేవలు అందించేలా చర్యలు తీసుకుంటోంది. సేవల ఆధునికీకరణతోపాటు పరిశోధనలకు పెద్దపేట వేయనున్నారు. రేవంత్?రెడ్డి సూచనలతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్? రాజనర్సింహ తరచూ అధికారులతో సమీక్షిస్తూ నిమ్స్?కు ఆధునిక వసతులు కల్పించే దిశగా కృషి చేస్తున్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వ బడ్జెట్?, సీఎస్?ఆర్? తదితర వనరుల ద్వారా సమకూరిన నిధుల్లో రూ.150 కోట్లకు పైగా వెచ్చించి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

ఆధునిక క్యాన్సర్ చికిత్సలకు నిమ్స్? శ్రీకారం

తాజాగా నెక్స్? జనరేషన్? సీక్వెన్సింగ్? (ఎన్?జీఎస్?) సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. కొన్నాళ్ల క్రితమే చేపట్టిన ప్రయోగాత్మక పరీక్షలు ఇప్పుడు విజయవంతమవడంతో శుక్రవారం నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. మొదటి విడతలో వందల మంది రోగుల శాంపిళ్లను ఎన్?జీఎస్? మిషన్?పై విజయవంతంగా పరీక్షించారు. వారందరికీ ఆధునిక క్యాన్సర్? చికిత్సలు అందించనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ అత్యాధునిక జన్యుపరీక్షను ప్రారంభించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. కార్పొరేట్? ఆసుపత్రుల్లో రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే ఈ పరీక్షను ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితంగా చేయనున్నారు.

అందరికీ ఒకే ఔషధం కాదు

ఇంత వరకు ఒకే రకం క్యాన్సర్? సోకిన వారికి ఒకేరకం మెడిసన్? ఉండేది. కానీ అది కొంత మందికి పని చేయకపోవడంతో ఆ వ్యాధి మరింత ఎక్కువ అవుతుంది. దీనికి కారణం రోగుల్లో జన్యులోపం వేర్వేరుగా ఉండటమే. ఉదాహరణకు ఇద్దరు వ్యక్తులకు ఊపిరితిత్తుల క్యాన్సర్? వస్తే వారిలో ఒకరికి ఈజీఎఫ్?ఆర్? జన్యువు మారితే, మరోకరిలో ఏఎల్?కే జన్యువు ఉండే అవకాశం ఉంది. ఈ తేడాను ఎన్?జీఎస్? పరీక్షతో తెలుసుకోవచ్చు. క్యాన్సర్?తో ఏ జన్యువు పాడైంది. ఏ జన్యువు ఎక్కువ మ్యుటేషన్?కు గురై క్యాన్సర్?కు కారణమైందో కచ్చితంగా గుర్తించవచ్చు. ఈ ఔషధంతో ఆ జన్యువుపైనే నేరుగా దాడి చేసే టార్గెటెడ్? థెరపీ, పర్సనలైజ్డ్? మందులను వైద్యులు సిఫార్సు చేయొచ్చు. ముఖ్యంగా స్టేజ్?-4 ఊపిరితిత్తులు, పెద్దపేగు, అండాశయ క్యాన్సర్లు, రొమ్ము, కీమోథెరపీ విఫలమైన వారికి ఎక్కువ ఉపయోగం ఉంటుందని డాక్టర్లు పేర్కొన్నారు.

నిమ్స్లో ఉచిత వైద్య పరీక్షలు

అన్ని ఆశలు వదులుకునే నాలుగో దశ క్యాన్సర్లలో ఉన్న ప్రస్తుతం ఇమ్యునోథెరపీ పెద్దది. శరీరంలోని వ్యాధి నిరోధక టి-కణాలు ప్రేరేపించి క్యాన్సర్?ను నియంత్రించేందుకు ఈ మందులు పనిచేస్తాయి. రూ.లక్షల విలువైన మందులు పనిచేస్తాయో లేదో తెలుసుకోకుండా గుడ్డిగా సిఫార్సు చేస్తే పెషేంట్?కి నష్టం కలగవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్?జీఎస్? పరీక్ష కీలకం. క్యాన్సర్? కాదు నివ్యాధికి చికిత్సేర్ధారణ పరీక్షలు సైతం అత్యంత ఖరీదైనవే. చికిత్సలో భాగంగా ఇచ్చే రకరకాల మందులు శరీరాన్ని పాడుచేస్తోంది. గతంలో మ్యుటేషన్లకు అనుగుణంగా చికిత్స అందిస్తున్నారు. అయితే మ్యూటేషన్ల నిర్ధారణ చేసే పరీక్షలు ఖరీదు వేల రూపాయలు ఉంటుంది. అలాంటిది ఇటీవల ఖరీదైన వైద్య పరీక్షలను తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉచితంగా నిమ్స్? అందిస్తోంది.

# తీవ్రమైన ఎండ, వడగాలులు నమోదైన రోజు సగటున సుమారు 3,400 అదనపు మరణాలు

## తాజా అధ్యయనం లో వెల్లడి

న్యూ ఢిల్లీ మే.29 ; దేశవ్యాప్తంగా వడగాలులు బీభత్సం సృష్టిస్తున్న వేళ ఓ అధ్యయనం షాకింగ్ విషయాలను వెల్లడించింది. దేశంలో తీవ్రమైన ఎండ, వడగాలులు నమోదైన రోజు సగటున సుమారు 3,400 అదనపు మరణాలు సంభవిస్తున్నాయని తాజా అధ్యయనం అంచనా వేసింది. ఇదే పరిశోధన మరో భయంకర విషయాన్ని కూడా చెప్పింది. వడగాల్పుల తీవ్రత వరుసగా ఐదు రోజుల పాటు కొనసాగితే, ఆ మరణాల సంఖ్య ఏకంగా 30,000 వరకు చేరుకునే అవకాశం ఉందని అధ్యయనం హెచ్చరించింది. పర్యావరణ మార్పులు దేశంలోని ప్రజల మరణాలకు ఎలా కారణం అవుతున్నాయనేది ఈ అధ్యయనం స్పష్టం చేసింది.

అమెరికాలోని 'యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ'కి చెందిన 'ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్' పరిశోధకులు పియూష్ నారంగ్, అశోక్ గాడ్గిల్ ఈ అధ్యయనం చేశారు. భారత్?లోని అన్ని జిల్లాల్లో మరణాలను అంచనా వేసేందుకు ఈ బృందం దేశంలోని 10 నగరాల్లో తీవ్రమైన ఎండ, వడగాలులకు సంబంధిత మరణాలను విశ్లేషించింది. ఈ అధ్యయనం ఫ్రాంటియర్స్ ఇన్ ఎన్విరాన్మెంటల్ హెల్త్ అనే జర్నల్లో ప్రచురితమైంది. దేశంలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (జ=ా) నుంచి సేకరించిన జిల్లా స్థాయి మరణాల రికార్డులు, 2024 జనాభా అంచనాలను విశ్లేషించి పరిశోధకులు ఈ నివేదికను రూపొందించారు.

'అదనపు మరణాలు' డేటా ఆధారంగా

ఈ అధ్యయనానికి సంబంధించిన విషయాలను పరిశోధకులు పీయూష్ నారంగ్, అశోక్ గాడ్గిల్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్త అధ్యయనాలు వేడికి సంబంధిత మరణాలు పెరుగుతున్నాయని చెబుతున్నప్పటికీ భారత్?లోని పలు జిల్లాల్లో వడగాలులు మరణాలను ఎలా ప్రభావితం చేస్తాయనే దానిపై సరైన సమాచారం అందుబాటులో లేదన్నారు. ఈ నేపథ్యంలో నమోదైన 'అదనపు మరణాలు' డేటా ఆధారంగా పరిశోధకులు ఈ నివేదికను రూపొందించారు. ప్రజారోగ్యం విభాగంలో 'అదనపు మరణాలు' అనేది ఒక నిర్దిష్టమైన కొలమానంగా చెబుతుంటారు. అకస్మాత్తుగా సంభవించే ప్రకృతి వైపరీత్యాలు, మహమ్మారులు, తీవ్రమైన వడగాల్పుల సమయంలో సాధారణం సంఖ్య కంటే ఎక్కువగా నమోదయ్యే మరణాలనే 'అదనపు మరణాలు' అని పరిగణిస్తారు. ఆ మరణాల ఆధారంగానే ఈ నివేదికను పరిశోధకులు రూపొందించారు.



గత కొన్ని రోజులుగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్?ప్రదేశ్, హరియాణలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు మించిపోయాయి. ఉత్తర, మధ్య, తూర్పు భారతదేశంలో తీవ్రమైన వడగాలులు నమోదవుతున్నాయి. ఈ క్రమంలోనే ముఖ్యంగా దేశవ్యాప్తంగా సంభవించే మొత్తం ఎండ మరణాల్లో సింహభాగం ఐదు రాష్ట్రాల్లోనే కేంద్రీకృతమై ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది. ఉత్తర్?ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోనే అత్యధికంగా మరణాలు నమోదవుతున్నాయని తెలిపింది. ఐదు రోజుల వడగాలుల సమయంలో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే సుమారు 8,100 అదనపు మరణాలు సంభవిస్తున్నాయని చెప్పింది. అదే సమయంలో అహ్మదాబాద్, జైపుర్, సూరత్ వంటి జిల్లాల్లో ఒక్కోసారి 250కి పైగా అదనపు మరణాలు సంభవిస్తున్నాయని తమ నివేదికలో పరిశోధకులు పేర్కొన్నారు.

## అలా అయితే... 8 ఏళ్లు

బెంగళూరు : ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్కు దైవ భక్తి మెండు. జాతకాలను, దైవాన్ని విశ్వసిస్తారు. అధిష్ఠానం ఆయనను ముఖ్యమంత్రిగా ప్రకటించినా.. ఇప్పుడు అధిక జేష్ఠ మాసం కావడంతో ఆయన ప్రమాణవచనాన్ని ఎప్పుడు స్వీకరిస్తారని అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో గురువారం ఉదయం అల్పాహార విందు పూర్తయిన అనంతరం తన నివాసం సమీపంలోని జ్యోతిష్యుడు ద్వారకానాథ్ను కలిసి మాట్లాడారు. మే 17న ప్రారంభమైన అధిక జేష్ఠ మాస జూన్ 15 వరకు కొనసాగనుంది. భగవంతునికి సంబంధించిన కార్యక్రమాలు మినహా ఎటువంటి శుభకార్యక్రమాలూ ఈ సమయంలో నిర్వహించరు. ముఖ్యమంత్రిగా డీకేను అధిష్ఠానం ప్రకటిస్తే జూన్ 15 వరకు వేచి ఉండడం సాధ్యం కాదు.

# మహానాడుకు దీటుగా వైసీపీ కార్యక్రమం

గుంటూరు మే 29, తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు కొనసాగుతోంది. అయితే టిడిపి మహానాడు ను దెబ్బతీయాలని చూసారు జగన్మోహన్ రెడ్డి. మీడియా వాచ్ మొత్తం మహానాడు పై ఉంటుందని గ్రహించి.. అదేరోజు రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. తద్వారా మీడియా దృష్టి కొంతవరకు మరల్చవచ్చు అనేది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. కానీ అది అంత సులువు కాదని తేలిపోయింది. ఎందుకంటే కేవలం అనుకూల మీడియా తప్ప.. మిగతా మీడియా దృష్టి అంతా మహానాడు పైనే ఉంచింది. గతానికి భిన్నంగా మహానాడు నిర్వహించడం? దానిని హైబ్రిడ్ అనే పేరు పెట్టడం ద్వారా.. అందరి దృష్టి అటువైపు వెళ్లేలా చేశారు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి పనిగట్టుకుని టిడిపి మహానాడు నిర్వహించిన రోజే పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం వెనుక పక్కా ప్లాన్ ఉందన్నది ఇట్టే తెలిసిపోతోంది. కానీ దానిని చిత్తు చేశారు చంద్రబాబు. సాధారణంగా మహానాడు అంటేనే మిగతా రాజకీయ పక్షాలకు ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. నందమూరి తారక రామారావు ఈ క్షణం మహానాడు ప్రారంభించారో తెలియదు కానీ.. పార్టీ అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా అక్కడ చర్చలు జరగడం.. సామాన్య కార్యకర్త నుంచి అధినేత వరకు అక్కడ కలుసుకోవడం.. యువతతో పాటు మహిళలకు ప్రత్యేక స్థానం ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పైగా అక్కడ ఆతిథ్యం, భోజన ఏర్పాట్లు అన్ని ప్రత్యేకమే. కానీ వాటిని పక్కన పెట్టి నిన్న హైబ్రిడ్ విధానంలో మహానాడు ఏర్పాటు చేశారు. దీంతో అందరి అంచనాలు హైబ్రిడ్ మహానాడు పై ఉండేవి. జాతీయ మీడియా సైతం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ఇటువంటి తరుణంలో జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికి ప్లాన్ చేసినట్లు తెలుస్తోందిఏదైనా ఒక పార్టీ భారీ కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు ప్రత్యర్థి పార్టీ వాటి జోలికి పోదు. చాలా సైలెంట్ గా ఉండి గమనిస్తుంది. అయితే హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు పై భారీ హైప్ ఏర్పడింది. ఎలా నిర్వహిస్తారు అనే సందిగ్ధం అన్ని పార్టీల్లో ఉండేది. జాతీయ స్థాయిలో సైతం ఇది చర్చకు దారి తీసింది. కచ్చితంగా ఇది తెలుగుదేశం పార్టీకి జాతీయ స్థాయిలో సైతం మంచి పేరు తీసుకొస్తుందని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సైతం ఆకర్షిస్తుందని గ్రహించి జగన్మోహన్ రెడ్డి వైసీపీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒకటి మీడియా ఒకే స్టాండ్ లో ఉండకుండా చూసుకోవడం.. ఇంకొకటి సొంత పార్టీ నేతల్లో అభద్రతాభావం రాకుండా చూసుకోవాలన్న ఉద్దేశంతోనే.. హైబ్రిడ్ మహానాడుకు ధీటుగా వైసిపి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు అనేది పొలిటికల్ వర్గాల్లో వస్తున్న ఒక మాట. అందులో ఎంత నిజం ఉందో చూడాలి.

### నేషనల్ లెవల్ లో హైప్

. మిగతా ప్రాంతీయ పార్టీలకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రాంతీయ ఆకాంక్షలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ఏర్పాటు అవుతుంటాయి. అందులో కొన్ని మాత్రమే సక్సెస్ అవుతాయి. ఇటువంటి సక్సెస్ పార్టీల్లో తెలుగుదేశం ఒకటి. ఆ పార్టీకి విజయాలు కొత్త కావు. అపజయాలు కొత్త కావు. సంక్షోభాలు కొత్త కావు. ఎలాంటి పరిస్థితినైనా తట్టుకొని నిలబడగలిగిన పార్టీ తెలుగుదేశం. అయితే నిన్ననే ఒక సక్సెస్ సాధించింది. పశ్చిమ ఆసియా ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ పై పడుతున్న తరుణంలో.. పొదుపు పాటించాలన్న ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో.. భౌతిక మహానాడు ను రద్దు చేశారు చంద్రబాబు. హైబ్రిడ్ విధానంలో ఏర్పాటు చేశారు. అయితే చెప్పేందుకు కాస్త వెరైటీగా ఉన్నా.. అది సాధ్యమేనా? అనే ప్రశ్న ఉత్పన్నం అయ్యింది. కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు తెలుగుదేశం పార్టీ శ్రేణులు. క్రమశిక్షణతో హైబ్రిడ్ మహానాడు ను విజయవంతంగా పూర్తి చేశారు తొలిరోజు. రెండో రోజు కూడా ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగుతోంది మహానాడు. దేశంలో మిగతా ప్రాంతీయ పార్టీలు సైతం తెలుగుదేశం పార్టీని అభినందించక తప్పదుపార్టీ కేంద్ర కార్యాలయంలో పరిమిత సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు. అది కూడా గతానికంటే భిన్నం. యువతతో పాటు మహిళలకు ప్రాధాన్యమిచ్చి.. వారిని వక్తల జాబితాలో చేర్పించి మాట్లాడించిన తీరు మాత్రం అభినందనీయం. మహానాడు ను చూస్తుంటే.. అక్కడి నాయకుల ప్రోత్సాహాన్ని చూస్తుంటే.. మరో నాలుగు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీకి నాయకత్వం లోటు లేనట్టే. అంతలా ప్రభావం చూపింది మహానాడు. ఎన్నో అనుమానాలను పటాపంచలు చేస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 1800 క్లస్టర్లకు పైగా ఏర్పాటు చేసి.. లక్షలాదిమంది కార్యకర్తలతో మమేకమై మహానాడు నడిపించిన తీరు మాత్రం అద్భుతమే. ఈ హైబ్రిడ్ మహానాడులో మరో ప్రత్యేకత ఉంది. అదే మహిళలకు 33% రిజర్వేషన్ల ప్రకటన. మహానాడు అంతా ఒక ఎత్తు.. ఆ ప్రకటన మరో ఎత్తు అన్నట్టు ఉంది. పార్లమెంటులో బిల్లుతో సంబంధం లేకుండా.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మంది మహిళలకు టికెట్లు ఇస్తామని లోకేష్ చేసిన ప్రకటన మహిళా లోకాన్ని ఆకట్టుకుంది. మహిళా థీమ్ తో సాగిన ఈ మహానాడు.. అదే తీరుతో కొనసాగింది. తెలుగుదేశం పార్టీ ఇక మహిళలదే అన్నట్టు పరిస్థితి ఉంది. యువతకు సైతం ప్రాధాన్యం ఇచ్చారు. మహానాడులో హాజరైన ప్రతి ఒక్కరు నాలుగు పదుల వయసులోని వారు కావడం గుర్తించాల్సిన అంశం. టిడిపి నాయకత్వం ఏ ఆలోచనతో ఈ హైబ్రిడ్ మహానాడు ను ఏర్పాటు చేసిందో.. ఆ టార్గెట్ ను చాలా సులువుగా అందుకుంది.

# కిం కర్తవ్యం... జగన్ ఆలోచన



విజయవాడ, మే 29, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో ప్రస్తుతం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియమించిన ఇంచార్జిల పనితీరుపై పార్టీ లోపలే చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం 175 నియోజకవర్గాలకు ఇంచార్జిలను నియమించినప్పటికీ, అందులో చాలామంది యాక్టివ్‌గా పని చేయడం లేదనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ముఖ్యంగా స్థానిక స్థాయిలో క్యాడర్‌తో మమేకం కావడం లేదని, ప్రజల్లో కనిపించే కార్యక్రమాలు కూడా తగ్గిపోయాయని విమర్శలు వస్తున్నాయి. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత చాలా మంది నాయకులు కొంత నెమ్మదించినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా సార్వత్రిక ఎన్నికలకు సమయం ఉండటంతో అప్పటి వరకు వేచి చూద్దామనే ఆలోచనలో కొందరు ఉన్నారని ప్రచారం సాగుతోంది. అయితే పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఈ ధోరణిపై అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను పార్టీకి కీలక పరీక్షగా ఆయన చూస్తున్నారని అంటున్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార కూటమికే ఎక్కువ ప్రభావం ఉంటుందని భావిస్తూ కొందరు వైసీపీ నేతలు పోరాటానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ , జనసేన భారతీయ జనతా పార్టీ కలిసి అధికారంలో ఉండటంతో కూటమికి బలం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారట. ఈ కారణంగా అనవసరంగా ఫీల్డ్‌లోకి దిగి ఇబ్బందులు ఎందుకు తెచ్చుకోవాలనే లెక్కల్లో కొందరు ఇంచార్జిలు ఉన్నారని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే జగన్ మాత్రం స్థానిక ఎన్నికలను చాలా సీరియస్‌గా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ ఏకగ్రీవాలు జరగకుండా చూడాలని, ప్రతి చోట పార్టీ జెండా ఎగరాలని ఆయన పార్టీ నేతలకు సూచించినట్లు సమాచారం. ముఖ్యంగా ఏదైనా చోట ప్రత్యర్థి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైతే దానికి సంబంధిత ఇంచార్జినే బాధ్యుడిగా పరిగణిస్తానని జగన్ హెచ్చరించినట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కూడా ఆయన సూచించారట. ఈరోజు స్థానిక స్థాయిలో బలపడితేనే రేపటి సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి ప్రయోజనం ఉంటుందని జగన్ భావిస్తున్నారని చెబుతున్నారు. దీంతో ఇంతకాలం నిశ్శబ్దంగా ఉన్న ఇంచార్జిలు ఇప్పుడు ఒక్కసారిగా అలర్ట్ అవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు స్థానిక ఎన్నికల్లో పార్టీ ప్రదర్శన బలహీనంగా ఉన్నా లేదా కొన్ని చోట్ల ఏకగ్రీవాలు ఎక్కువగా జరిగినా అది నేరుగా ఇంచార్జిల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పార్టీని సమర్థంగా ముందుకు నడిపే సామర్థ్యం లేదని భావిస్తే కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వొచ్చనే చర్చ కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు వైసీపీ ఇంచార్జిలకు పెద్ద పరీక్షగా మారనున్నాయి. జగన్ పెట్టిన ఈ టెస్ట్‌లో ఎవరు సక్సెస్ అవుతారు, ఎవరు వెనుకబడతారు అన్నది వచ్చే నెలల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఏపీ పాలిటిక్స్ లో బిగ్ చేంజ్

విజయవాడ, మే 29, రాజకీయం అంటే టాప్ లెవెల్ లో సాగేది. అంతా అంతపురం రహస్యాల మాదిరిగా ఉండేది. కోటలూ కోటరీలు అగ్ర నాయకుల మంతనాలు అక్కడే నిర్ణయాలు వాటిని అమలు చేయమని పై నుంచి దిగువ దాకా ఆదేశాలు. దాంతో రాజకీయం రక్తి కట్టేది. అంతా బాగానే సాగిపోయేది. రాజకీయ అధినాయకత్వాలు సైతం తమ చుట్టూ నలుగురుని ఉంచుకుని వారితోనే పార్టీ అంతా అనుకుంటూ పోతే అది ఇంకా బాగుండేది. కానీ కాలం మారుతోంది. అభిప్రాయాలు కూడా మారుతున్నాయి. రాజకీయం అంటే పైన కాదు కిందకు చూడు అంటోంది లేకపోతే పునాదులు సైతం కూలి మొత్తం రాజకీయమే కుప్ప కూలుతుందని కూడా హెచ్చరిస్తున్నారు. అలాంటి ఉదంతాలు ఉదాహరణలు ఏపీలోనూ దేశంలోనూ చాలా చోట్ల జరిగాయి. ఆ బాధిత రాజకీయాన్ని చూసి అంతా ఇపుడు సర్దుకుంటున్నారు. ఏ రాజకీయ పార్టీకి అయినా కార్యకర్తలే ముఖ్యం. వారే జీవ గర్ర. ఒక విధంగా చెప్పాలీ అంటే రాజకీయ పార్టీ అనే భవనానికి పునాదులు పైన ఎక్కడో లేవు. అవి భూతలం మీదనే ఉన్నాయి. గ్రౌండ్ లెవెల్ లోనే ఉన్నాయి. అక్కడ కనుక పటిష్టంగా లేకపోతే ఎంతటి భవనం అయినా కుప్ప కూలుతుంది. ఇది అవగతం అయిన రాజకీయ పార్టీలు ఇపుడు అంతా కిందకే చూస్తున్నాయి. క్షేత్ర స్థాయికే ప్రాధాన్యత ఇస్తున్నాయి. కార్యకర్తే మాకు కావాలి అని నినాదాలు ఇస్తున్నాయి. ఏపీలో తెలుగుదేశం వైసీపీ జనసేన పార్టీలలో ఇపుడు కార్యకర్తలకే అధిక ప్రాధాన్యత దక్కుతోంది. తెలుగుదేశం పార్టీలో సగటు కార్యకర్తలకు పొలిట్ బ్యూరో వంటి అత్యున్నత విధాయక మండలిలో చోటు కల్పించి తెలుగుదేశం తానేంటో నిరూపించుకుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే పెద్ద పీట అని మాటలకే చెప్పడం కాదు చేతలలోనూ నిరూపించుకుంది. పార్టీలో కీలక పదవులు వారికే దక్కుతున్నాయి. నామినేటెడ్ పదవులు వారికే ఇస్తున్నారు. అంతే కాదు మంత్రుల దాకా కొత్త వారికి చాన్స్ ఇస్తూ టీడీపీలో ఒక కొత్త విప్లవానికి నాంది పలికింది. రానున్న కాలంలో కొత్త నాయకత్వం రావాలన్న పార్టీకి విజయాలు దక్కాలన్నా కూడా క్యాడర్ నుంచే అన్నది టీడీపీ అర్ధం చేసుకున్నంతగా ఎవరూ అర్థం చేసుకోలేదు అని చెప్పాల్సిందే. 2024 ఎన్నికల్లో కార్యకర్తలు పార్టీని పట్టించుకోక్పోవడం వల్ల ఎంతటి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందో వైసీపీ కంటే ఎవరికీ ఎక్కువగా తెలియదు అని చెప్పాలి. అందుకే వైసీపీ ఎన్నికల అనంతరం కార్యకర్తల జపం చేస్తోంది. వైసీపీ 2.0లో కార్యకర్తలకే పెద్ద పీట అని అధినాయకత్వం పదే పదే చెప్పడం వెనక కూడా ఈ మూల సూత్రమే దాగి ఉంది. అధినాయకుడికి ఎంతటి ఇమేజ్ ఉన్నా గ్రౌండ్ లో పనిచేసేది క్యాడర్ మాత్రమే అని వారికి అసంతృప్తి కలిగి అలిగి దూరం వెళ్తే పార్టీ పుట్టె మునుగుతుందని అనుభవం పూర్వకంగా తెలుసుకున్న వైసీపీ దిద్దుబాటు చర్యలకు దిగుతోంది. అందులో భాగమే బూత్ లెవెల్ దాకా కమిటీలు వేయడంతో పాటు పనిమంతులకు పార్టీలో కీలక స్థానాలు కల్పిస్తమని చెబుతోంది. అలా వైసీపీ బూత్ లెవెల్ కార్యకర్తలే మార్గదర్శకులు అంటోంది. తరచుగా మీడియాలోనూఎక్కువగా వినిపించే పేరు. ఇక్కడున్న సంక్లిష్ట రాజకీయాలే దీనికి కారణం. సాధకులతో సేన : ఇక ఏపీలో మరో కీలక పార్టీ జనసేన సాధకులతో పార్టీని కొత్త పుంతలు తొక్కిస్తోంది. ఉద్యమి సాధక్ అంటూ జనసేన కొత్త అంగాలను నిర్మించింది. వీరంతా కూడా గ్రౌండ్ లెవెల్ నుంచి వచ్చిన వారే కారణం. అధినేత పవన్ సైతం సాధకులే పార్టీకి వెన్నెముక అని స్పష్టంగా చెప్పారు. వారి సేవలను పార్టీ వినియోగించుకుంటుంది అని కూడా భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే సాధకులకు గుర్తింపు కచ్చితంగా ఉండేలా జనసేనలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. మొత్తం మీద చూస్తే రాజకీయం మారుతోంది. పక్క ఉన్న అగ్ర నేతలను చూసి ధీమా పడే రోజులు పోయాయి. వారే పార్టీ అనుకుని నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకుంటే బొక్క బోర్లా పడతామన్నది కూడా పార్టీలకు అర్థం అయింది.

దాంతో కష్టించి పనిచేసే కార్యకర్తలకు ఇపుడు మంచి రోజులు వస్తున్నాయని అంటున్నారు.

అంతే కాదు వీరి నుంచి రాబోయే కాలానికి కాబోయే నాయకులు పుట్టుకుని వస్తారని కూడా చెబుతున్నారు.

# క్లీన్ గోదావరి అడుగులు

రాజమండ్రి, మే 29, వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. పవిత్ర గోదావరి నదితోపాటు రాష్ట్రంలోని ప్రధాన నదులను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు అత్యున్నత స్థాయి 'ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మంగళవారం రాత్రి ఈ ఆదేశాలు వెలువడ్డాయని చెబుతున్నారు. రాజమహేంద్రవరం పర్యటనలో గోదావరి కాలుష్యాన్ని ప్రత్యక్షంగా చూసిన ఉప ముఖ్యమంత్రి పవన్ చలించిపోయారు. ఏడాదిలో పుష్కరాలు జరుగుతుండగా, నదిలో కలుషిత జలాలు కలపకుండా ఆపలేకపోతున్నారని అధికారులపై డిప్యూటీ సీఎం సీరియస్ అయ్యారు. దీంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు ఆదేశాలిచ్చారని చెబుతున్నారు. . రెండు రోజుల పాటు గోదావరి పరివాహక ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి మధ్యలో ఉన్న నల్లా ఛానల్, ఆంధ్ర పేపర్ మిల్స్ పరిశ్రమల పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. పరిశ్రమల నుంచి వస్తున్న ప్రమాదకర రసాయన వ్యర్థాలు, నగరంలోని మురుగునీటిని శుద్ధి చేయకుండా నేరుగా పవిత్ర గోదావరిలో కలపడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తులు తాము మురుగు నీటిలో స్నానం చేస్తున్నామనే భావనతో వెళ్లకూడదు. ప్రతి ఒక్కరికీ పవిత్రమైన, స్వచ్ఛమైన గోదావరి జలాల్లో స్నానం చేస్తున్నామనే అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతి కలగాలి' అనే అభిప్రాయంతో నదీ కాలుష్యం నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గోదావరి నది దుస్థితిపై తీవ్రంగా చలించిపోయిన పవన్ కళ్యాణ్, రాజమండ్రిలోనే ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి, తక్షణమే అంతర్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ అత్యున్నత స్థాయి కమిటీకి పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. కమిటీలో ఇతర కీలక సభ్యులుగా పురపాలక పరిపాలన శాఖ కమిషనర్, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి కమిషనర్, పరిశ్రమలు, వ్యవసాయం, మత్స్య శాఖల కమిషనర్లు ఉంటారు. అదేవిధంగా రాష్ట్ర టూరిజం అథారిటీ సీఈఓ, దేవాదాయ శాఖ కమిషనర్, జలవనరుల శాఖ ఈఎన్‌సీ, గ్రామీణ నీటి సరఫరా ఈఎన్‌సీ, క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ మిషన్ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారు. గోదావరి పరివాహక జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల కలెక్టర్లు కూడా ఇందులో సభ్యులుగా వ్యవహరిస్తారు. సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఏర్పాటైన ఈ టాస్క్ ఫోర్స్ తో గోదావరికి కొత్త కళ తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కృతనిశ్చయంతో ఉన్నారని అంటున్నారు. . ప్రతి 15 రోజులకు సమీక్ష ఇక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కఠినంగా వ్యవహరించేలా విధులను ఖరారు చేశారు.

15 రోజులకు ఒకసారి కమిటీ తప్పనిసరిగా సమావేశమై పనుల ప్రగతిని సమీక్షించాలని సూచించారు. గోదావరితో పాటు ఇతర నదుల్లోకి కాలుష్యం ఎక్కడెక్కడ నుంచి చేరుతుందో క్షేత్రస్థాయిలో గుర్తించాలని దిశానిర్దేశం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సూచనల ప్రకారం మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలవకుండా శాశ్వత పర్యావరణ రక్షణ చర్యలను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు స్వచ్ఛమైన, పవిత్రమైన నదీ జలాలను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అడుగులు వేస్తోందని తాజా నిర్ణయాల ఆధారంగా విశ్లేషిస్తున్నారు.

# కర్ణాటక సీఎంగా శివకుమార్

మొదటి పేజీ తరువాయి

టొయోటా క్వాలిస్ కారు ప్రత్యేకత ఏమిటి?

టొయోటా క్వాలిస్ భారత్‌లో చాలా ప్రజాదరణ పొందిన ుాజుం అని తెలిసిందే. ఇది 2000 సంవత్సరంలో లాంచ్ చేశారు. చేయబడింది మరియు ఈ వాహనమే భారతదేశంలో టొయోటాకు గుర్తింపు తెచ్చిన మొదటి పెద్ద ుాజుంగా మారింది. ఆ సమయంలో దీని పోటీ టాటా సుమో మహీంద్రా బొలెరో వంటి వాహనాలు ఉన్నాయి. ప్రారంభంలో దీనికి అంతగా సక్సెస్ రాలేదు. కానీ క్రమంగా దీని స్ట్రాంగ్ బాడీ, అద్భుతమైన మైలేజ్, తక్కువ మెయింటెనెన్స్ కారణంగా ఇది ప్రజల మెప్పు పొందింది. పెద్ద కుటుంబాలు, టాక్సీ వ్యాపారంతో ముడిపడి ఉన్నవారు దీనిని ఎంతగానో ఇష్టపడేవారు. లాంచ్ అయిన తొలి సంవత్సరంలోనే ఈ ుాజుం 21 వేల కంటే ఎక్కువ యూనిట్లు విక్రయించింది. 5 ఏళ్లలో 1.4 లక్షలకు పైగా యూనిట్లు అమ్ముడయ్యాయి. ఆ తర్వాత టొయోటా కంపెనీ ఈ కారు ఉత్పత్తి, విక్రయాలను నిలిపివేసింది.

ఎవరీ డీకే శివకుమార్

డీకే శివకుమార్ కర్ణాటక కాంగ్రెస్‌లో పవర్‌ఫుల్ లీడర్. పార్టీలో ఆయనను 'ట్రబుల్ షూటర్'గా, కష్టకాలంలో పరిస్థితులను చక్కదిద్దే నేతగా పేరు తెచ్చుకున్నారు. ఆయన చాలా చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు. త్వరలో కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. డీకే శివకుమార్ 1989లో మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. అప్పటి నుండి కర్ణాటక రాజకీయాల్లో ఆయన పట్టు సాధిస్తూ వచ్చారు. ఆయన పలుమార్లు కనకపుర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు పలువురు ముఖ్యమంత్రుల కేబినెట్‌లో మంత్రిగా సేవలు అందించారు. గత ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడంతో కీలకపాత్ర పోషించారు

# తిరుపతిలో మద్యం మత్తులో

# ఏఎస్ఐ హల్చల్

తిరుపతి మద్యం మత్తులో ఒక ఏఎస్ఐ హాల్ చల్ చేసాడు. ఉచితంగా బిర్యానీ ఇవ్వలేదని పూర్వీక సెంటర్లో ఉన్న హోటల్ యజమానిపై ఎస్పీఎఫ్ ఏఎస్ఐ రాము దాడికి దిగాడు. నన్నే డబ్బులు అడుగుతావా అంటూ యజమానిపై దాడి చేయడంతో, హోటల్ యజమాని తిరిగి ఏఎస్ఐపై దాడి చేసాడు. చుట్టుపక్కల వాళ్లు జోక్యం చేసుకున్నా, ఏఎస్ఐ తన పంతం వీడలేదు.

# ఏపీకి రాహుల్

విజయవాడ, మే 29, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మునుపెన్నడూ లేని విధంగా పునర్వైభవం సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే ప్రయత్నాల్లో భాగంగా.. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ( త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతున్నారనే వార్త పొలిటికల్ సర్కిల్స్‌లో కాక రేపుతోంది. రాహుల్ గాంధీ పర్యటనను పురస్కరించుకుని రాష్ట్రంలో ఒక భారీ బహిరంగ సభను నిర్వహించడానికి కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటికే సన్నాహాలు షురూ చేశాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పటికీ, రాబోయే స్థానిక సంస్థల.. పంచాయతీ, మున్సిపల్, జెడ్పీటీసీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలంటే గ్రామస్థాయి నుండి పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయడమే ఏకైక మార్గమని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారు. రాహుల్ గాంధీ స్వయంగా రంగంలోకి దిగడం ద్వారా క్షేత్రస్థాయి నాయకులలో, కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని నింపవచ్చని, తద్వారా స్థానిక ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వొచ్చని కాంగ్రెస్ గట్టి ప్లాన్ వేసింది.రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతున్న ప్రస్తుత తరుణాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో కాంగ్రెస్ సాంప్రదాయ ఓటు బ్యాంక్ అయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను మరియు వైఎస్సార్ అభిమానులను తిరిగి హస్తం గూటికి చేర్చడమే రాహుల్ గాంధీ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. జగన్ కంటే వైఎస్ షర్మిలకే వైఎస్సార్ అసలైన రాజకీయ వారసత్వం ఉందనే మెసేజ్‌ను ఈ బహిరంగ సభ వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లనున్నారు.రాహుల్ గాంధీ ఏపీ పర్యటనలో భాగంగా నిర్వహించే బహిరంగ సభలో.. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, హామీల అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని కాంగ్రెస్ ప్రధాన అస్త్రాలుగా ఎంచుకోనుంది. ఏపీకి రావాల్సిన ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకత వంటి కీలక సెంటిమెంట్ అంశాలపై రాహుల్ గాంధీ ఈ వేదిక నుండి గళం విప్పనున్నారు. ఈ పర్యటనతో ఏపీలో కాంగ్రెస్ మళ్లీ ప్రధాన రాజకీయ శక్తిగా మారుతుందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో తాము ఊహించని ఫలితాలు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ పీఏకు బిగిస్తున్న ఉచ్చు

విజయవాడ, మే 29, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అత్యంత ఆప్తుడు, ఆయన నీడలా ఉండే వ్యక్తిగత సహాయకుడు కే. నాగేశ్వరరెడ్డి చుట్టూ సిట్ ఉచ్చు బిగుస్తోంది. వరుసగా రెండో రోజు ఆయనను సుదీర్ఘంగా విచారించడం, ఆయన ఆర్థిక సామ్రాజ్యంపై వెలుగులోకి వస్తున్న సంచలన నిజాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో సిట్ దర్యాప్తు ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఐదేళ్లు జగన్ మోహన్ రెడ్డి పక్కనే ఉండి చక్రం తిప్పిన కేఎన్ఆర్‌ను సిట్ అధికారులు విజయవాడ కార్యాలయంలో విచారిస్తున్నారు. బుధవారం సుమారు 9 గంటల పాటు ప్రశ్నించిన అధికారులు, పలు ప్రశ్నలకు ఆయన పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో గురువారం కూడా విచారణకు రావాలని ఆదేశించారు. గురువారం అంతా ఆయనను ప్రశ్నిస్తున్నారు. కేఎన్ఆర్ భార్య పేరిట ఉన్న బ్యాంక్ ఖాతాలు, రియల్ ఎస్టేట్ వెంచర్లలో పెట్టుబడులపై సిట్ గురిపెట్టింది.వైసీపీ అధికారంలోకి రాకముందు కేఎన్ఆర్ ఒక సామాన్య మధ్యతరగతి వ్యక్తి అని, ఆయనకు పెద్దగా ఆదాయ వనరులు లేవని సిట్ తన దర్యాప్తులో గుర్తించింది. అయితే, 2019-24 మధ్య కాలంలో ఆయన ఆర్థిక స్థితి ఊహించని రీతిలో పెరిగింది. తిరుపతి జిల్లా కేవీబీ పురంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబంతో కలిసి కొనుగోలు చేసిన 47 ఎకరాల వెంచర్‌లో.. కేఎన్ఆర్ భార్య శశికళ పేరుతో 10 ఎకరాలు రిజిస్ట్రేషన్ అయినట్లు సిట్ ఆధారాలు సేకరించింది. రికార్డుల్లో ఎకరం రూ. 8 లక్షలుగా చూపినప్పటికీ, అసలు విలువ కోట్లలో ఉంటుందని, అది లిక్కర్ స్కాం ద్వారా వచ్చిన లంచం వాటానేనని సిట్ బలంగా అనుమానిస్తోంది.కేఎన్ఆర్ భార్య బ్యాంక్ ఖాతాల్లోకి గత ఐదేళ్లలో సుమారు రూ. 19.85 కోట్లు జమ అయినట్లు అధికారులు గుర్తించారు. ఈ డబ్బు ఎక్కడి నుండి వచ్చిందని ప్రశ్నించగా.. కుటుంబ వ్యాపారాల ద్వారా వచ్చింది అని ఆయన బదులిచ్చారు.

అయితే, ఆయా సంస్థల టర్నోవర్‌కు, జమ అయిన మొత్తానికి ఎక్కడా పొంతన లేదని సిట్ తేల్చింది. విజయవాడ శివార్లలోని రామవరప్పాడులో ఉన్న ఒక భారీ కార్ షోరూమ్‌లో కేఎన్ఆర్ కేవలం రూ. 2-3 కోట్లు పెట్టుబడి పెట్టి 50 శాతం వాటాను ఎలా దక్కించుకున్నారనేది ఇప్పుడు మిస్టరీగా మారింది.సిట్ ప్రధానంగా రెండు కోణాల్లో దర్యాప్తు చేస్తోంది. ఒకటి.. కేఎన్ఆర్ తన హోదాను వాడుకుని సొంతంగా సంపాదించారా? లేదా ఆయన పేరిట ఉన్న ఆస్తులన్నీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి చెందిన బినామీ ఆస్తులా? అన్నది తేల్చాల్సి ఉంది. లిక్కర్ సిండికేట్ నుంచి వచ్చే నెలవారీ మామూళ్లు కేఎన్ఆర్ ద్వారానే పైకి వెళ్లేవని సాక్ష్యాధారాలు లభించినట్లు సమాచారం. ఒకవేళ కేఎన్ఆర్‌ను అరెస్టు చేస్తే, ఆ స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ కేసులో జగన్ పాత్రను మరింత స్పష్టంగా నిరూపించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.కేఎన్ఆర్ వంటి నమ్మకస్తుడైన వ్యక్తి అరెస్టయితే, అది జగన్ మోహన్ రెడ్డికి పెద్ద రాజకీయ దెబ్బ కానుంది. ఇప్పటికే ఈ కేసులో ఈడీ , ఐటీ శాఖలు రంగంలోకి దిగాయి. దాదాపు రూ. 3,500 కోట్ల కుంభకోణంగా చెబుతున్న ఈ వ్యవహారంలో.. కిక్‌బ్యాక్‌లు, హవాలా మార్గాల్లో నగదు మళ్లింపు జరిగిందని సిట్ చార్జిషీట్‌లో పేర్కొంది.

ఏ క్షణమైనా కేఎన్ఆర్‌ను కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉండటంతో వైసీపీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. అధికారంలో ఉన్నప్పుడు అపరిమితమైన శక్తిగా వెలిగిన కేఎన్ఆర్, నోరు విప్పితే లిక్కర్ స్కాంలోని పెద్ద తలకాయలు బయటకు రావడం ఖాయం. ఒక సామాన్య పీఏ స్థాయి వ్యక్తి వందల కోట్ల ఆస్తులు ఎలా కూడబెట్టారనే ప్రశ్నకు సమాధానం దొరికితే.. ఏపీ మద్యం పాలసీ వెనుక ఉన్న అసలు మాస్టర్ మైండ్ ఎవరో తేలిపోతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# రాజ్యసభ రేసులో ఎవరు...

ఏలూరు, మే 29, ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 18న జరగబోయే రాజ్యసభ ఎన్నికలలో జనసేన పార్టీకి దక్కే ఒకే ఒక్క స్థానంపై పవన్ కళ్యాణ్ పక్కా వ్యూహంతో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఇతర పార్టీలు కార్పొరేట్ శక్తులకు పెద్దల సభ సీట్లు ఇచ్చినట్లు కాకుండా, ఈసారి కేవలం జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నేతకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తోంది. ఈ రేసులో మొదటి నుండి పవన్ కళ్యాణ్‌కు అన్ని విధాలా అండగా నిలిచిన ప్రముఖ పారిశ్రామికవేత్త, జనసేన నేత లింగమనేని రమేష్ పేరు దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాల్లో బలమైన టాక్ నడుస్తోంది.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నుదన్నుగా నిలిచిన రమేష్‌ను పెద్దల సభకు పంపడం ద్వారా పవన్ కళ్యాణ్ ఒక బలమైన సందేశాన్ని ఇవ్వాలని చూస్తున్నారు. లింగమనేని రమేష్‌తో పాటు పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన కాపు సామాజిక వర్గానికి చెందిన మరికొందరు సీనియర్ లీడర్ల పేర్లను కూడా పవన్ కళ్యాణ్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఉమ్మడి గోదావరి జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పేరు కూడా పరిశీలనలో ఉంది.అసెంబ్లీ ఎన్నికల్లో సీటు త్యాగం చేసిన నాయకులకు లేదా పార్టీ వాయిస్‌ను ఢిల్లీ స్థాయిలో హిందీ, ఇంగ్లీష్ భాషల్లో పవర్‌ఫుల్‌గా వినిపించగల జనసేన ముఖ్య నేతలకు ఈ ఛాన్స్ ఇస్తే బాగుంటుందని అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు లోక్‌సభ మరియు రాజ్యసభ రెండింటిలోనూ జనసేనకు అధికారిక ప్రాతినిధ్యం లేదు.ఈ ఎన్నికతో తొలిసారిగా రాజ్యసభలో జనసేన జెండా ఎగరబోతుండటంతో, పవన్ కళ్యాణ్ ఎంపిక చేసే అభ్యర్థిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేవలం జనసేన పార్టీ ఐడెంటిటీని, రాష్ట్ర హక్కులను ఢిల్లీలో గట్టిగా వినిపించే పక్కా జనసేన వాదికే ఈ సీటు దక్కుతుందని పార్టీ శ్రేణులు నమ్ముతున్నాయి. జూన్ 1న నోటిఫికేషన్ విడుదల కానుండటంతో, ఈ వారంలోనే పవన్ కళ్యాణ్ జనసేన అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

విజయ్ కోసం మహానాడులో డిమాండ్

ప్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మహానాడు కొనసాగుతోంది. తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్నారు. ఇంధన ఆదాలో భాగంగా ప్రధాని సూచనతో పూర్తి డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ మహానాడుకు ఎంతో ఆదరణ లభిస్తోంది. ఏకకాలంలో లక్షలాదిమంది టిడిపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నారు. దాదాపు ఓ 20 తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చిస్తున్నారు. 175 నియోజకవర్గాల్లో తీర్మానాలను పెట్టాలని కూడా సూచించింది నాయకత్వం. అయితే ఉమ్మడి విశాఖ జిల్లా నర్సీపట్నం నియోజకవర్గ టిడిపి నుంచి వింత ప్రతిపాదన, తీర్మానం వచ్చింది. అది స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం. అక్కడి టిడిపి శ్రేణులు అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ కు పదవి ఇవ్వాలని తీర్మానించడం విశేషం.తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ అనుబంధం చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబానికి. 1983 నుంచి ఇప్పటివరకు అంటే ఓ రెండు సార్లు తప్పించి.. ఏకధాటిగా నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు అయ్యన్నపాత్రుడు. టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారి ఆయన మంత్రి అయ్యారు. ఈసారి మాత్రం శాసనసభ స్పీకర్ గా ఎంపికయ్యారు. 1998లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడిగా కూడా ఎన్నికయ్యారు అయ్యన్నపాత్రుడు. తెలుగుదేశం పార్టీ పట్ల విధేయత చూపించడంలో ముందుంటుంది అయ్యన్నపాత్రుడు కుటుంబం. ఆయన రాజకీయ వారసుడిగా విజయ్ తెరపైకి వచ్చారు. తండ్రి మాదిరిగా దూకుడుగా ఉంటారు. వైసిపి ఐదేళ్ల కాలంలో అస్సలు వెన్నుచూపలేదు. పైగా టిడిపి సోషల్ మీడియాకు విశేష సేవలు అందించారు. ప్రస్తుతం నర్సీపట్నం నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన అసెంబ్లీకి పోటీ చేయడం ఖాయమని తెలుస్తోంది.అయితే తాజా మహానాడులో విజయ్ కు రాజ్యసభ పదవి ఇవ్వాలని తీర్మానించింది టిడిపి. ఎందుకంటే ఆయన పార్టీ కోసం చేసిన సేవలకు గుర్తింపుగా ఇవ్వాలని నర్సీపట్నం టిడిపి క్యాడర్ కోరుకుంటుంది. గత కొద్ది రోజులుగా రాజ్యసభకు విజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

బీసీ సామాజిక వర్గం ఆపై యువకుడు కావడంతో కలిసి వచ్చే అంశం. వైసిపి హయాంలో సైతం ధైర్యంతో ముందుకు సాగిన చరిత్ర ఆయనది. లోకేష్ టీంలో కీలక సభ్యుడు కూడా. అందుకే ఆయనకు రాజ్యసభ పదవి ఇవ్వాలన్న డిమాండ్ తెలుగుదేశం పార్టీలోనే పెరుగుతుంది. చూడాలి మరి చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో?

# బోర్డర్ లో ఫుల్ సెక్యూరిటీ...

కోల్ కత్తా, మే 29, (న్యూస్ పల్స్)ఒక దేశంలో అంతర్గత భద్రత పటిష్టంగా ఉంటేనే .. అక్కడి ప్రజలకు మెరుగైన జీవనం లభిస్తుంది. అలాకాకుండా అంతర్గత భద్రత ఇబ్బందికరంగా ఉంటే ప్రజల పరిస్థితి దారుణంగా ఉంటుంది. గతంలో మన దేశంలో అంతర్గత భద్రత అంత గొప్పగా ఉండేది కాదు.

ముఖ్యంగా బిఎస్ఎఫ్ ఆధీనంలో ఉన్న 15 రాష్ట్రాలలో చొరబాట్లు ఉండేవి. ఫలితంగా ఆయుధాలు అక్రమంగా మనదేశంలోకి రవాణా అయ్యేవి. నకిలీ నోట్లు, మాదకద్రవ్యాలు వచ్చేవి. దీనివల్ల దేశంలో ఆందోళనకర పరిణామాలు చోటు చేసుకునేవి.పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బంగ్లాదేశ్ నుంచి భారీగా వలసలు ఉండేవి. మమతా బెనర్జీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బంగ్లాదేశ్ ప్రజలకు మన దేశ పౌరసత్వం లభించినట్టు ఆరోపణలు ఉన్నాయి. అస్సాం.. త్రిపుర రాష్ట్రాలలో కూడా బంగ్లాదేశ్ ప్రజలకు మన దేశ పౌరసత్వం సులభంగానే లభించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొన్ని రాష్ట్రాలలో ఒక్క మతానికి సంబంధించిన జనాభా అధికంగా పెరుగుతున్నట్టు కేంద్రం గుర్తించింది. గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా సరిహద్దు కలిగి ఉన్న రాష్ట్రాలలో ఒక మతానికి సంబంధించిన జనాభా అధికంగా పెరుగుతోందని.. దీనివల్ల సంక్షేమ పథకాలు.. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కష్టమవుతుందని వ్యాఖ్యానించారు. ఆయన మాటలను చాలామంది తేలికగా తీసుకున్నారు.ప్రధానమంత్రి ఆ మాటలను ఇప్పుడు క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రంగంలోకి దిగి మనదేశంలో ఉన్న 15 రాష్ట్రాల సరిహద్దులను పర్యవేక్షిస్తున్నారు. అక్కడ ఏకంగా కంచెలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంతేకాదు ఒక హై లెవెల్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ హై లెవెల్ కమిటీ అన్ని రాష్ట్రాలలో జనాభా లెక్కలను పరిశీలిస్తుంది. ఒక మతంలో అధికంగా పెరుగుదల ఉంటే.. అది ఎందుకు సాధ్యమైందో లోతుగా విశ్లేషణ చేస్తుంది. ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తుంది.ఇప్పటికే హోమ్ మినిస్టర్ అమిత్ షా రాజస్థాన్ లోని బికనీర్ ప్రాంతంలో పర్యటించారు. అక్కడ సరిహద్దులను పరిశీలించారు. మరోవైపు అస్సాం, త్రిపుర ప్రాంతాలలో ఇప్పటికే బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చిన వారిని బయటికి పంపించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కూడా పంపిస్తున్నారు. మిగతా ప్రాంతాలలో కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తారని తెలుస్తోంది. సరిహద్దు రాష్ట్రాల్లో అమిత్ షా పర్యటించడం.. కంచె నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న నేపథ్యంలో.. ఇకపై చొర బాట్లు.. అక్రమ కార్యకలాపాలకు తావుండదని జాతీయ వాదులు చెబుతున్నారు.

# ట్రెండింగ్ లో ఇథనాల్ కుకింగ్ స్టౌ...

ముంబై, మే 29, (న్యూస్ పల్స్) పశ్చిమాసియా యుద్ధం కారణంగా దేశంలో ఇంధన సంక్షోభం నెలకొంది క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో దేశంలో పెట్రో ధరలు పెరుగుతున్నాయి. ఎల్పీజీ సరఫరా నిలిచిపోవడంతో వాటి ధరలను కేంద్రం పెంచింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లలో గ్యాస్ సరఫరా నిలిచిపోయి మూతపడుతున్నాయి. ఈ తరుణంలో ప్రయత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఇంధన రంగంలో కొత్త మలుపు రాబోతోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఇటీవల ఇథనాల్ ఆధారిత కుకింగ్ స్టవ్‌లను ఎల్‌పీజీ సిలిండర్లకు ఆర్థికపరంగా మంచి ప్రత్యామ్నాయంగా సిఫార్సు చేశారు. దేశీయ ఇంధన వనరులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ ప్రతిపాదన వచ్చింది. ఇథనాల్ స్టవ్‌లను ప్రోత్సహించడానికి యువతను ఆకర్షించేలా రూ.40 కోట్ల ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించడం ఈ సూచనకు ఆచరణాత్మక బలం ఇస్తోందిఈ స్టవ్‌లో నీటిలో కేవలం 7 శాతం ఇథనాల్ కలిపితే సరైన మంట వస్తుందని గడ్కరీ తెలిపారు. సాధారణ ఎల్‌పీజీ స్టవ్‌లతో పోలిస్తే ఇందులో మసి, పొగ, కాలుష్యం ఏమీ ఉండదు. ఇథనాల్ సులభంగా లభ్యమవుతుంది మరియు దేశంలోని చక్కెర కర్మాగారాలు, మక్క ఉత్పత్తి నుంచి సులభంగా తయారు చేయవచ్చు. ఇప్పటికే ఈ స్టవ్‌లు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయి, కాబట్టి సాధారణ ప్రజలు సులభంగా ప్రయత్నించవచ్చు.ఎల్‌పీజీ సిలిండర్ ధరలు ఎప్పటికప్పుడు పెరుగుతున్న నేపథ్యంలో ఇథనాల్ స్టవ్ గృహిణుల ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చు. పొగ, మసి లేకపోవడం వల్ల ఇంటి లోపలి గాలి నాణ్యత మెరుగుపడుతుంది. ముఖ్యంగా గ్రామీణ మహిళల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. క్రూడ్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడటం తగ్గి, దేశీయ ఇథనాల్ ఉత్పత్తి పెరిగి రైతులకు కొత్త ఆదాయ వనరు అవుతుంది. రూ.40 కోట్ల పథకం ద్వారా స్టార్టప్‌లు, యువ ఇంజనీర్లు ఈ టెక్నాలజీని మరింత మెరుగుపరచడానికి ప్రోత్సాహం లభిస్తుంది.ఇథనాల్ బ్లెండింగ్‌లో భారత్ ఇప్పటికే ముందుకు వచ్చింది. పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని పెంచడం ద్వారా క్రూడ్ ఆయిల్ ఆదా చేస్తోంది. ఇప్పుడు కుకింగ్ రంగంలోకి ఈ టెక్నాలజీని తీసుకురావడం సమగ్ర ఇంధన వ్యూహంలో భాగమని చెప్పవచ్చు.అయితే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి:ఇథనాల్ సరఫరా గొలుసు బలోపేతం చేయాలి. సాధారణ ప్రజలు మారడానికి అవగాహన కార్యక్రమాలు అవసరం. స్టవ్ ధర, భద్రత, వినియోగ సౌలభ్యం వంటి అంశాల్లో మెరుగుదల చేయాలి. ఈ పథకం విజయవంతమైతే గ్రామీణ భారత్‌లో ఇంధన వినియోగం, పర్యావరణ రంగంలో ముఖ్యమైన మార్పు వస్తుంది. ప్రభుత్వం ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తే రైతులు, పరిశ్రమలు, గృహిణులు మూడు వర్గాలు కూడా లాభపడతాయి.

# బావమరిది కోసం బావగారు...

హైదరాబాద్, మే 29, బాలయ్య బాబు నట వారసుడు అయిన మోక్షజ్ఞ సినిమా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తాడు అంటూ గత కొన్ని సంవత్సరాల నుంచి వార్తలైతే వినిపిస్తున్నాయి. గత సంవత్సరం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సినిమా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నాడు అంటూ ఒక సినిమాని కూడా అనౌన్స్ చేశారు. కానీ అనుకోని కారణాలవల్ల ఆ సినిమా ఆగిపోయింది. ఇప్పుడు మరోసారి తన ఎంట్రీ ఉంటుందని వార్తలు వస్తున్నప్పటికి ప్రేక్షకులు మాత్రం ఆ మాటలు నమ్మడం లేదు. ఎందుకంటే మోక్షజ్ఞ ఇండస్ట్రీకి సంవత్సరం ముందే రావాల్సింది. ఇక ఇప్పుడు తనకి 30 సంవత్సరాల వయసుకు వచ్చింది. ఇప్పుడు ఇండస్ట్రీకి వచ్చి ఏం చేస్తాడు?ఆయన ఏం చేసిన కూడా మరో 5 సంవత్సరాల సమయం పడుతుంది. ఈ లోగా 40 సంవత్సరాల వయసుకి దగ్గరవుతాడు. అప్పుడు ఎలాంటి సినిమాలు చేస్తాడు. అనేది కూడా తెలియాల్సి ఉంది.నిజానికి మోక్షజ్ఞ కి సినిమా ఇండస్ట్రీకి రావడం ఇంట్రెస్ట్ లేకపోతే అది స్ట్రెయిట్ గా బాలయ్య బాబుకి చెప్పేసి కామ్ గా ఉంటే సరిపోతుంది. అలా కాదని ప్రతి నెలకొకసారి మోక్షజ్ఞ సినిమా స్టార్ట్ అయిపోతుంది అంటూ అభిమానుల్లో ఒక ఆనందాన్ని నింపి మళ్లీ అంతలోనే అది లేదు అంటూ అసంతృప్తిని నింపే ప్రయత్నం చేస్తున్నారు.దీని వల్ల అటు అభిమానులతో పాటు, ఇటు నందమూరి ఫ్యామిలీ కూడా చాలా వరకు డిస్టబెన్స్ గా ఫీల్ అవుతున్నారు. ఇకప్రస్తుతం మోక్షజ్ఞ వల్ల బావ అయినా నారా లోకేష్ సైతం రంగంలోకి దిగి తన బామ్మర్దిని హీరోగా మార్చాలనే ప్రయత్నం చేయబోతున్నాడట. మోక్షజ్ఞ కోసం లోకేష్ స్వయంగా ఒక రెండు కథలను విని సెలెక్ట్ చేసి మరి పెట్టాడట.మోక్షజ్ఞ ఆ కథలలో నటిస్తాడా లేదా అనేది తెలియాల్సి ఉంది. మరి ఇంతకీ ఈ సినిమాలను డైరెక్ట్ చేసే డైరెక్టర్ ఎవరు అనేది కూడా తెలియాల్సి ఉంది? ఇప్పటివరకు నందమూరి అభిమానులు మోక్షజ్ఞ కోసం ఎదురు చూశారు. కానీ ఇక మీదట వాళ్లకు ఎదురుచూసే అంత ఓపిక లేదు ఇప్పటికైనా మోక్షజ్ఞ ఇండస్ట్రీకి వస్తే బాగుంటుంది. విమర్శలు వచ్చే ప్రమాదం కూడా ఉంది?

## ఏపీలో మరో బస్సు ప్రమాదం

కడప జిల్లా గోపవరం మండలం పిపికుంట సమీపంలో అర్ధరాత్రి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. విజయవాడ నుంచి కడపకు వెళుతున్న సమయంలో ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 30 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. వారిని 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ కరుడుగట్టిన తీవ్రవాది

విజయవాడ ప్రొఫెసర్ నాగేశ్వర్ మేధావి కాదు కరుడుగట్టిన తీవ్రవాదని బీజేపీ నాయకుడు ఎమ్మెల్సీ సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు చేసారు. అతను బీజేపీకి వ్యతిరేకంగా పనిచేసే ఓ తీవ్రవాది, నక్సలైట్. కమ్యూనిజాన్ని కాపాడుకోలేక టీవీల ముందు కూర్చొని మాట్లాడుతున్నాడు. జమ్మూ కాశ్మీర్లో పీడీపీ పార్టీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారు అని నాగేశ్వర్ రావు నన్ను అడిగాడు, అవసరమైతే ఒవైసీతో కూడా పొత్తు పెట్టుకుంటామని చెప్పానని అన్నారు.

# చల్లబడుతున్న వాతావరణం...

హైదరాబాద్, మే 29 తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ, ఏపీలో వాతావరణం చల్లబడుతోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు కూడా ఒకట్రెండు రోజుల్లో ఎంటర్ కానుండటంతో వర్షాలు పడుతున్నాయి. ఇప్పటికే.. ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో రాత్రి వాన కుమ్మేసింది. కొన్నిచోట్ల ఈదురుగాలు బీభత్సం, ఉరుములు, మెరుపులు భయపెట్టాయి. జూన్ 3,4 తేదీల్లో నైరుతి రుతుపవనాలు కేరళ తీరంలోకి ప్రవేశించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే రుతుపవనాలు లక్షద్వీప్‌నకు చేరుకున్నాయని.. వచ్చే వారంలో మరింత విస్తరిస్తాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో 5-10 తేదీల్లో రుతుపవనాలు ప్రవేశిస్తాయని.. 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో పెను మార్పులు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో వచ్చే మూడురోజులు రాష్ట్రంలో పొడి వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిస్తాయని వివరించింది. ఇదిలాఉంటే.. ద్రోణి ప్రభావంతో శుక్రవారం మార్కాపురం, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రాష్ట్రంలో ఎండల తీవ్రతతో పాటు కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఇవాళ.. 79 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 152 మండలాల్లో వడగాల్పుల ప్రభావం చూపే అవకాశం ఉంది.

**ఏఏ జిల్లాల్లో వానలు పడ్డాయంటే..**

ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణా జిల్లా గుడివాడలో ఈదురుగాలులతో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడింది. మధ్యాహ్నం వరకు ఎండ మిడిసిపడగా.. సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయి భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేని వర్షంతో రోడ్లు జలమయం అయ్యాయి. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో గుడివాడ అంధకారంగా మారింది. విజయవాడ, మచిలీపట్నం, తిరువూరు, మైలవరం ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల బీభత్సంతో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. చెట్లు నేలకొరిగాయి. రోడ్లపై ఎక్కడికక్కడ విరిగిపడ్డ చెట్లు, కరెంట్ స్తంభాలు. తూర్పుగోదావరి జిల్లాలో ఈదురుగాలతో కూడిన భారీ వర్షం కురిసింది. రాజమండ్రిలో పలుచోట్ల ఈదురు గాలుల బీభత్సం సృష్టించాయి. భారీ వర్షంతో రోడ్లు జలమయం అయ్యాయి. రాజమండ్రి నగరమంతా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొన్ని చోట్ల రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా భారీ ఈదురుగాలులు అలజడి సృష్టించాయి. సాయంత్రం తర్వాత ఒక్కసారిగా వాతావరణం కూల్‌కూల్‌గా మారిపోయింది. ఈదురుగాలుల ధాటికి పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. హోర్డింగ్‌లు కొట్టుకుపోయాయి. ఈదురుగాలుల ప్రభావంతో అలర్ట్ అయిన అధికారులు ముందుగానే విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పలు ప్రాంతాలు అంధకారంలోకి వెళ్లాయిఅల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో పలుచోట్ల వర్షం పడింది. పాడేరులో వడగళ్లతో కూడిన భారీ వర్షం పడగా.. అరకులో భారీ వర్షం కురిసింది. చింతపల్లిలో తేలికపాటి వర్షం పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం పడింది. ఇల్లందు, కొత్తగూడెం మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు, పినపాక, కరకగూడెం మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురుగాలుల ధాటికి కొన్నిచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు రోడ్లపై పడిపోయాయి.

# భారీగా తగ్గిన క్రూడ్ ఆయిల్ ధరలు

హైదరాబాద్, మే 29 ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సద్దుమణుగుతుండటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా దిగివస్తున్నాయి. ఇరాన్, అమెరికా దేశాలు ఒక శాంతి ఒప్పందానికి అంగీకరించిన నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌క్రూడ్ ఆయిల్ ధర దాదాపు 6 శాతం తగ్గి, బ్యారెల్‌కు 88.3 డాలర్లకు పడిపోయింది. మరోవైపు బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 93 డాలర్లు పలుకుతోంది.

మొత్తంగా చూస్తే మే నెలలో చమురు ధరలు ఏకంగా 16 నుండి 18 శాతం మేర తగ్గడం గమనార్హం. మార్చి, ఏప్రిల్‌లలో విపరీతంగా పెరిగిన ధరలు, ప్రస్తుతం ఐదు వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. చమురు ధరలు ఇంతలా తగ్గడానికి ప్రధాన కారణం 'హోర్ముజ్ జలసంధి'గుండా రవాణా పునరుద్ధరణకు ఇరాన్ అంగీకరించడమే. ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన చమురు రవాణా మార్గాలలో ఇదొకటి. ప్రపంచ ముడి చమురు, ఎల్ఎన్‌జీ సరఫరాలో సుమారు 20 శాతం వాటా ఈ మార్గం గుండానే సాగుతుంది. ఇటీవల యుద్ధ వాతావరణం కారణంగా ఈ మార్గంలో రవాణా నిలిచిపోయింది. అయితే, నెల రోజుల్లోగా ఇక్కడ సాధారణ వాణిజ్య నౌకాయానాన్ని పునరుద్ధరిస్తామని ఇరాన్ ప్రకటించడంతో మార్కెట్ ఊపిరి పీల్చుకుంది. ఇప్పటికే సుమారు 4 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురుతో రెండు విదేశీ సూపర్‌ట్యాంకర్లు ఈ మార్గం గుండా నిరాటంకంగా ప్రయాణించాయి. అమెరికా-ఇరాన్ దేశాలు 60 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా ప్రాథమిక అంగీకారానికి వచ్చాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇరు దేశాలు శాంతియుతంగా చర్చలు జరపనున్నాయి. రవాణా మార్గాల పునరుద్ధరణలో భాగంగా వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు ఇరాన్ కట్టుబడి ఉంది. అయితే, అమెరికాతో పరోక్ష చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని ఇరాన్ అధికారి ఒకరు తెలపగా, శాంతి ఒప్పందాన్ని పూర్తిగా ఖరారు చేయడానికి మరికొన్ని రోజులు పట్టవచ్చని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య ఈ ఒప్పందం పూర్తిగా కుదిరి, చమురు సరఫరా ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగితే.. ముడి చమురు ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలకు, ముఖ్యంగా చమురు దిగుమతులపై ఆధారపడే దేశాలకు పెద్ద ఉపశమనం కలిగించే అంశం.

# సిటీలో జాగా కొనేదెలా...

హైదరాబాద్, మే 29, అప్పట్లో కోకాపేట ప్రాంతంలో భూములను వేలం వేసినప్పుడు ఎకరం 100 కోట్లు పోయింది. గత ఏడాది రాయదుర్గం ప్రాంతంలో ఎకరం భూమి ధర 100 కోట్లకు మించిపోయింది. దీంతో యావత్ దేశం మొత్తం మన వైపు ఆశ్చర్యంగా చూసింది. ముంబై.. చెన్నై.. కోల్కతా.. పూణే వంటి మెట్రో నగరాలలో కూడా ఈ స్థాయిలో ధరలు లేవు. కానీ హైదరాబాదులో మాత్రం అంతకుమించి అనే స్థాయిలో భూములకు ధరలు పలికి.. సరికొత్త రికార్డులు నమోదవుతున్నతీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. హైదరాబాద్ నగరంలో టీజీఐఐసి భూముల వేలం నిర్వహించింది. రాయదుర్గం ప్రాంతంలోని పాన్ మక్తా ఏరియాలోని సర్వేనెంబర్ 83/1 లో ఆరు ఎకరాల 29 గుంటల భూమికి వేలం వేస్తున్నారు.. ఎకరం భూమిని 237 కోట్లకు ఓ కంపెనీ కొనుగోలు చేసింది. ఇంకా ఈ భూమికి సంబంధించి వేలం జరుగుతున్న నేపథ్యంలో భారీగా సొమ్ములు ప్రభుత్వానికి సమకూరే అవకాశం కనిపిస్తోంది. గత ఏడాది ఇదే ప్రాంతంలో 7.6 ఎకరాలను ప్రభుత్వం వేలం వేసింది. అప్పుడు ఎకరం ధర 177 కోట్లు పలికింది. నాడు ప్రభుత్వానికి ఏకంగా 1357.59 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఇప్పుడు అంతకు మించిన స్థాయిలో ధర పలకడం విశేషం. హైదరాబాద్ నగరంలో పెద్దపెద్ద కంపెనీలు రియల్ ఎస్టేట్ వ్యవహారాలు సాగిస్తున్నాయి. భారీగా భవనాలను నిర్మిస్తున్నాయి. ముఖ్యంగా రాయదుర్గం.. మంచిరేవుల.. నార్సింగి.. కోకాపేట.. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్.. నేక్నాం పుర వంటి ఏరియాలలో భూములకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఇక్కడ ఎకరం ధర 100 కోట్లలో ఉంది. అందువల్లే ఇక్కడ భారీగా భవనాలను నిర్మించడానికి రియల్ ఎస్టేట్ కంపెనీలు ఆసక్తిని చూపిస్తున్నాయి. ఫార్మా కంపెనీలు.. ఫైనాన్షియల్ కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులు ఇక్కడ శాశ్వత నివాసం ఏర్పరచుకుంటున్నారు. అందువల్లే ఇక్కడ నివాస సముదాయాలకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఫలితంగా పెద్ద పెద్ద కంపెనీలు ఇక్కడ భూములను కొనుగోలు చేసి భారీ స్థాయిలో భవనాలను నిర్మిస్తున్నాయి. ఇప్పటికే రాజ్ పుష్ప.. అపర్ణ.. మై హోమ్.. జనప్రియ వంటి కంపెనీలు అత్యంత భారీగా నివాస సముదాయాలను నిర్మిస్తున్నాయి. అందువల్లే ఇక్కడ భూములను వందల కోట్లు ఖర్చుపెట్టి కొనుగోలు చేస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో ఒక ఎకరం వచ్చేసి 237 కోట్లు పలికిందంటే మామూలు విషయం కాదు. దీంతో యావత్ దేశం మొత్తం హైదరాబాద్ వైపు చూస్తోంది. కాగా, ధరలు ఈ స్థాయిలో పెరిగితే హైదరాబాదులో సామాన్యులు జాగాలు కొనే పరిస్థితి ఉండదని.. నిపుణులు చెబుతున్నారు.

### పెద్ది సినిమా టికెట్ ధరల పెంపుకు ఏపీ ప్రభుత్వం అనుమతి

విజయవాడ రామ చరణ్ హీరోగా నటించిన పెద్ది సినిమా టికెట్ ధరలు పెంచడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. టికెట్ ధరల పెంపుతో పాటు రోజుకు 5 షోలకు కుడా అనుమతినిచ్చింది. జూన్ 3న రాత్రి 8 గంటలకు స్పెషల్ ప్రీమియర్ షోకు పర్మిషన్ జారీ చేసింది. స్పెషల్ ప్రీమియర్ షో కోసం టికెట్ ధర గరిష్ఠంగా రూ.600గా నిర్ణయించింది. 10 రోజులపాటు మల్టీప్లెక్సుల్లో రూ.125, సింగిల్ స్క్రీన్లలో టికెట్ రూ.100 పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది.

# తెలంగాణపై కర్ణాటక ఎఫెక్ట్... సోషల్ మీడియాలో ప్రచారం

హైదరాబాద్, మే 29, కర్ణాటకలో టీంను మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. మూడేళ్లు సీఎంగా ఉన్న సిద్ధరామయ్యను తప్పించి ఆయన స్థానంలో డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టబోతోంది. దీనికి సంబంధించిన ప్రక్రియను సజావుగా జరిగేలా చూస్తోంది. అయితే కర్ణాటకలో నాయకత్వం మార్చినట్టు తెలంగాణలో కూడా చేయించాలనే ఆలోచనలో కొందరు కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టారట. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేసి రెండున్నరేళ్లు అయ్యింది. అందుకే నాయకత్వంలో మార్పు దిశగా ఎందుకు అధిష్ఠానం ఆలోచించకూడదని ప్రశ్నిస్తున్నారట. కర్ణాటకలో అనుసరించే విధానం తెలంగాణకు ఎందుకు అప్లై చేయకూడదని కూడా అధిష్ఠానం వద్దకు రాయబారం పంపుతున్నట్టు తెలుస్తోంది. కర్ణాటకలో మారుతున్న రాజకీయాలు ఇప్పుడు తెలంగాణలోనూ షేక్ చేస్తున్నాయి. అక్కడి మాదిరిగానే ఇక్కడ కూడా మార్పులు చేర్పులు జరిగేలా అధిష్ఠానాన్ని ఒప్పించేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డిని సీఎంగా అంగీకరించని ఓ వర్గం నేతలు వీలుచిక్కినప్పుడల్లా అధిష్ఠానం వద్ద తమ అభిప్రాయాన్ని చెబుతూ వస్తున్నారు. అయితే ఇప్పుడు కర్ణాటకలో మార్పులు చేస్తున్నందున పనిలో పనిగా తెలంగాణలో మార్పులు చేర్పులు చేయాలని రిక్వస్ట్ చేస్తున్నారు. ఎలాగూ మంత్రి వర్గ విస్తరణ చేయాల్సిన సమయం వచ్చిందని దానికి బదులు మొత్తం టీంను మారిస్తే వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ మరింత బలపడుతుందని వారు విశ్లేషణలు వినిపిస్తున్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డికి అధిష్ఠానానికి ఫిర్యాదులు చేయడం, ఆయన్ని మార్చాలని డిమాండ్‌లు చేయడం ఇదేమి కొత్త కాదు. ఆయన పదవీబాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సాగుతోంది. ఆయన పదవీ ప్రమాణం చేసిన నాటి నుంచే ఇలాంటి ప్రచారం సాగుతోంది. ఆయనకు అధిష్ఠానం వద్ద ప్రతిష్ఠ లేదని, అపాయింట్‌మెంట్స్ కూడా ఇవ్వడం లేదని కొన్ని రోజులు ప్రచారం సాగింది. ఎప్పటికప్పుడు వాటిని తన మార్క్ రాజకీయంతోనే తిప్పికొడుతూ వస్తోంది రేవంత్ వర్గం. ఇప్పుడు కర్ణాటకలో జరిగిన పరిణామాలతో ఇప్పుడు ఇలాంటి ప్రచారం ఊపందుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టి నాటి నుంచి నేరుగా ఆయనపై అసంతృప్తి వ్యక్తం చేసిన నేతలు కనిపించలేదు. అడపాదడపా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి వారు మాత్రమే తన అసహనాన్ని వ్యక్తం చేశారు. తర్వాత ఆయనపై కొందరు పార్టీ నుంచి వెళ్లిపోయిన తర్వాత రేవంత్‌ను విమర్శించారు. అటు మంత్రివర్గంలో కానీ, ఇటు పార్టీలో కానీ నేరుగా రేవంత్‌తో ఢీ కొట్టిన నేత కనిపించలేదు. కానీ సమయం వచ్చినప్పుడల్లా అధిష్ఠానానికి మాత్రం రిపోర్టులు పంపిస్తున్నారని పార్టీ ఇన్‌సైడ్ టాక్. ఇది ఏ స్థాయికి వెళ్తుందో చూడాలి. కర్ణాటక కాంగ్రెస్ రాజకీయానికి, తెలంగాణలో రాజకీయానికి చాలా తేడా ఉంది. కర్ణాటకలో అధికారం చేపట్టిన మొదట్లోనే డీకే వర్గం, సిద్ధరామయ్య వర్గం మధ్య స్పష్టమైన ఒప్పందం జరిగిందని అంటున్నారు. రెండున్నరేళ్లు చొప్పున పదవిలో ఉండేందుకు అంగీకరించారని అప్పట్లోనే ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసేందుకు ఇద్దరు నేతలు కూడా ఆఖరి నిమిషం వరకు ఫైట్ చేశారు. చివరకు డీకేను శాంతింపజేసిన అధిష్ఠానం సిద్ధరామయ్యకు కుర్చీని అప్పగించింది. అప్పటి నుంచి ఇరు వర్గాల మధ్య తీవ్రమైన ఫైట్ నడిచింది. ఎప్పటికప్పుడు అధిష్ఠానం జోక్యం చేసుకొని వారికి సర్ది చెప్పింది. ఒకానొక స్టేజ్‌లో డీకే బీజేపీలోకి జంప్ అవుతారనే ప్రచారం సాగింది. అయితే ఇప్పుడు తన వర్గం నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో సీఎం కుర్చీ కోసం డీకే పట్టుబట్టారు. మూడేళ్లు పూర్తి కావడంతో తన సంగతి ఏంటని డీకే శివకుమార్ ప్రశ్నించడంతో సిద్ధరామయ్యను తప్పుకోమని కాంగ్రెస్ అధినాయకత్వం చెప్పింది. తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదు. ఎన్నికల దశ నుంచే ముఖ్యమంత్రి అభ్యర్థిగా అనధికారికంగా రేవంత్ రెడ్డి కొనసాగారు. పార్టీని తన కష్టంతో అధికారంలోకి తీసుకొచ్చారనే పేరు తెచ్చుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి పదవి కోసం ఒకరిద్దరు నేతలు ప్రయత్నాలు చేసినా అధిష్ఠానం మాత్రం రేవంత్ రెడ్డి పేరును మాత్రమే పరిశీలించింది. మిగతా ఆశావాహులతో చర్చించి వాస్తవాన్ని వివరించింది. దీంతో వారంతా సైలెంట్ అయిపోయారు. తమకు తగిన గౌరవం లభిస్తే చాలు అన్నట్టు ఉండిపోయారు. ఎప్పటికప్పుడు అధిష్ఠానం వద్దకు వెళ్లి తలనొప్పి కలిగించే నేతలు ఇక్కడ కనిపించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత తన కంటే సీనియర్లను మంత్రివర్గంలో తీసుకున్న రేవంత్ రెడ్డి వారి గౌరవానికి భంగం కలగుండా జాగ్రత్త పడుతున్నారు. నిర్ణయాలు తీసుకునేటప్పుడ వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. ఇప్పటికుప్పుడు రేవంత్‌ను దించేసి సీఎం సీట్లు కూర్చోవాలనే ఆలోచన ఉన్న మంత్రులు కనిపించడం లేదు. ఉన్నా అలాంటి వారి చర్యలు ఆ దిశగా కనిపించడం లేదు.

మరోవైపు కర్ణాటకలో జరిగినట్టు పవర్ షేరింగ్ ఒప్పందాలు జరగలేదు. దీంతో రేవంత్ రెడ్డి అంటే ఇష్టం లేని కాంగ్రెస్ నేతలు కొందరు మాత్రమే అధిష్ఠానం వద్దకు వెళ్లి తమ మనసులోని మాటను చెబుతున్నారు. అందుకే అధిష్ఠానం మైండ్‌లో తెలంగాణలో టీం మార్చే ఆలోచన ఏదీ లేదని తెలుస్తోంది. అయితే ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణ విషయంలో మాత్రం కసరత్తు సాగుతోందని చెబుతున్నారు. దీనిపై ఇప్పటికే చర్చలు మొదలయ్యాయని, త్వరలోనే కీలక ప్రకటన వస్తుందని కూడా అంటున్నారు.

# మైలేజ్ మ్యాజిక్ కోసం రేవంత్ యత్నాలు

హైదరాబాద్, మే 28, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు అవుతోంది. పరిపాలన పరంగా వేగంగా అడుగులు వేస్తున్నప్పటికీ ప్రచార మైలేజీ ఆశించిన స్థాయిలో రావడం లేదన్న ఆందోళన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పార్టీ అగ్రనేతల్లోనూ కనిపిస్తోంది. ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల కంటే, చిన్నపాటి విమర్శలు సోషల్ మీడియాలో ఎక్కువగా హైలైట్ అవుతుండటంతో దీన్ని అధిగమించేందుకు వ్యూహకర్త సునీల్ కనుగోలు సేవలను మరింత అధికారికంగా ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వచ్చినప్పటి నుంచి రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి కీలక పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోంది. అయితే, క్షేత్రస్థాయిలో ఈ పథకాల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల కంటే, చిన్నపాటి లోపాలను ఎత్తిచూపుతున్న ప్రతిపక్షాల సోషల్ మీడియా ప్రచారమే బలంగా వినిపిస్తోంది. ప్రభుత్వం పని చేస్తోంది కానీ.. చెప్పుకోవడంలో విఫలమవుతోంది అన్న విమర్శ స్వయంగా పార్టీ అంతర్గత సమావేశాల్లోనే వ్యక్తమైంది. ఈ గ్యాప్‌ను భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు సరికొత్త ప్రచార వ్యూహానికి పదును పెడుతున్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో వ్యూహకర్త సునీల్ కనుగోలు పాత్ర అత్యంత కీలకం. ప్రస్తుతం ఆయన బృందం పార్టీ కోసం పని చేస్తున్నప్పటికీ, ప్రభుత్వ పరంగా ప్రచార సమన్వయం లోపించిందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. అందుకే సునీల్ కనుగోలును కేవలం పార్టీ వ్యూహకర్తగానే కాకుండా, ప్రభుత్వ అధికారిక సలహాదారుగా నియమించుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెరగడంతో పాటు, పథకాల సమాచారం ప్రజల్లోకి వేగంగా వెళ్తుందని ఆశిస్తున్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్‌ను బలంగా నిర్మించుకుంది. ఇప్పుడు అదే వ్యవస్థ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడి చేస్తోంది. దీన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ ఐటీ వింగ్ కొంత వెనుకబడి ఉందన్నది కాదనలేని సత్యం. సునీల్ కనుగోలు పర్యవేక్షణలో ప్రచార వ్యవస్థను ప్రక్షాళన చేసి, ప్రభుత్వ విజయాలను డిజిటల్ మాధ్యమాల్లో వైరల్ చేయడంతో పాటు, ప్రతిపక్షాల విమర్శలను తక్షణమే తిప్పికొట్టేలా వార్ రూమ్ ను బలోపేతం చేయబోతున్నారు. ప్రభుత్వం భారీగా సంక్షేమ పథకాలకు నిధులు వెచ్చిస్తున్నా, ప్రజల్లో పెర్సెప్షన్ మార్చడంలో ప్రచారం లోపిస్తోంది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, లబ్ధిదారుల అభిప్రాయాలను వీడియోల రూపంలో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, ఇన్ఫ్లుయెన్సర్ల ద్వారా ప్రభుత్వ విధానాలను ప్రచారం చేయించడం వంటి ఆధునిక పద్ధతులను సునీల్ కనుగోలు టీమ్ సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా యువతను ఆకట్టుకునేలా ఇన్ఫోగ్రాఫిక్స్, షార్ట్ వీడియోలపై దృష్టి సారించనున్నారు. ప్రభుత్వానికి అనుకూలమైన గాలిని సృష్టించడమే సునీల్ కనుగోలు టీమ్ ముందున్న అసలైన టాస్క్. గతంలో కర్ణాటకలో పనిచేసిన అనుభవంతో, ఇక్కడ కూడా ప్రభుత్వానికి ఒక పాజిటివ్ ఇమేజ్ తీసుకురావాలని హైకమాండ్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

పరిపాలనలో ఎంత వేగం ఉన్నా, అది ప్రజలకు చేరినప్పుడే రాజకీయంగా ప్రయోజనం చేకూరుతుంది. సునీల్ కనుగోలును అధికారికంగా రంగంలోకి దించడం ద్వారా రేవంత్ రెడ్డి కేవలం పరిపాలనే కాదు, రాజకీయ బ్రాండింగ్‌లోనూ ముందంజ వేయాలని చూస్తున్నారు. ఈ వ్యూహకర్త అస్త్రం కాంగ్రెస్‌కు ఏ మేరకు మైలేజీ తెస్తుందో వేచి చూడాలి.

### హైకోర్టులో హైడ్రాకు మరోసారి ఎదురుదెబ్బ నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ఆగ్రహం

హైదరాబాద్ హైడ్రాకు తెలంగాణ హైకోర్టు మరోసారి మొట్టికాయ వేసింది. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని మండిపడింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేటలోని గోల్డిష్ ప్రేస్తా విల్లా కాంపౌండ్ వాల్ను, ఈ నెల 26వ తేదీన హైడ్రా ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేసిందని విల్లా యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. కోర్టులో వివాదం పెండింగ్ ఉండగానే అక్రమంగా ప్రహరీ గోడ కూల్చివేశారని యజమాని తరపు న్యాయవాది వాదనలు విని, స్టేటస్ కో కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేయడం సరికాదని, ఈ అంశంపై కౌంటర్ దాఖలు చేయాలని హైడ్రాతో పాటు జీహెచ్ఎంసీ అధికారులకు నోటీసులు జారీ చేసింది.

# గోల్కొండ నుండి టూంబ్స్ వరకు రోప్ వే...

హైదరాబాద్, మే 29, సాధారణంగా రోప్‌వేలు కొండలు, పర్యాటక ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తాయి. కానీ ఇకపై హైదరాబాద్ లాంటి మహానగరాల్లో ప్రజా రవాణాకు, పర్యాటక రంగానికి ఉపయోగపడేలా సరికొత్త ప్రణాళిక సిద్ధమవుతోంది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించడానికి మాస్ ట్రాన్సిట్ పద్ధతిలో రోప్‌వేలను అందుబాటులోకి తెచ్చేందుకు వారణాసి నమూనాను ఇక్కడ పరిశీలిస్తున్నారు. హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలోని యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ దీనికి సంబంధించిన కార్యాచరణను రూపొందిస్తోంది. ప్రభుత్వానికి ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు గాను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానంలో ఈ ప్రాజెక్టులను నిర్మించాలని భావిస్తున్నారు. నగరంలోని మెట్రో, రైల్వే స్టేషన్ల నుండి సమీప వాణిజ్య, వ్యాపార సముదాయాలకు , పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ ఒక రోప్‌వే సర్క్యూట్ ఏర్పాటు చేయడం ఇందులో కీలకమైన అంశం.నగరంలో తొలుత ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గోల్కొండ పక్కనే ఉన్న టూంబ్స్ వరకు సుమారు 2 కిలోమీటర్ల పరిధిలో రోప్‌వే ఏర్పాటుకు హెచ్‌ఎండీఏ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. అక్కడి నుండి జూ పార్క్ వరకు దాదాపు 6 కిలోమీటర్ల మేర ఏరియల్ వ్యూ (ఆకాశ మార్గం) రోప్‌వేతో అనుసంధానం చేసే వీలుంది. ట్యాంక్‌బండ్ నుండి సంజీవయ్య పార్క్ వరకు కూడా రోప్‌వేను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

ప్రైవేటు ఆస్తుల పైనుంచి ఈ రోప్‌వే మార్గాలు వెళ్లేటప్పుడు బాధితులకు తగిన పరిహారం అందించేలా పాలసీలో మార్పులు కోరుతూ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతం కేంద్ర రక్షణ శాఖ (యాఅ) పరిధిలోని ప్రాంతాల నుండి క్లియరెన్స్ కోసం హెచ్‌ఎండీఏ ప్రయత్నాలు చేస్తోంది. అక్కడి నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి.దేశంలోనే తొలి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ రోప్‌వే వ్యవస్థ వారణాసిలో రూపొందుతోంది. అక్కడ కంటోన్మెంట్ రైల్వే స్టేషన్ నుండి గోడోలియా చౌక్ వరకు 3.8 కిలోమీటర్ల మేర 5 స్టేషన్లతో పనులు జరుగుతున్నాయి. రోడ్డు మార్గంలో వెళ్తే ట్రాఫిక్ వల్ల 45 నిమిషాల నుండి గంట సమయం పట్టే ఈ దూరాన్ని, రోప్‌వే ద్వారా కేవలం 16 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. దీని ద్వారా రోజుకు 96 వేల మంది ప్రయాణించేలా డిజైన్ చేశారు. హైదరాబాద్‌లో కూడా వానాకాలంలో చిన్న దూరాలకు (2-3 కి.మీ) తీవ్ర ట్రాఫిక్ జామ్స్ ఏర్పడుతుంటాయి. ఇలాంటి తక్కువ దూరాల ప్రయాణానికి రోప్‌వేలు ఎంతో మేలని నిపుణులు చెబుతున్నారు. భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకుంటూ, సామాన్యులకు అందుబాటులో ఉండేలా టికెట్ ధరలను నిర్ణయిస్తే ఈ ప్రాజెక్టు నగరవాసులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుంది.

గరంలో ప్రతిపాదిత రూట్లు:

గోల్కొండ టు టూంబ్స్: ముందుగా నగరంలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గోల్కొండ నుంచి కుతుబ్ షాహీ టూంబ్స్ వరకు 2 కిలోమీటర్ల మేర రోప్‌వే ఏర్పాటు చేయనున్నారు.

గోల్కొండ నుంచి జూ పార్క్: గోల్కొండ ప్రాంతం నుండి నెహ్రూ జూ పార్క్ వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర ఏరియల్ వ్యూతో రోప్‌వేలను అనుసంధానం చేసే అవకాశం ఉంది.

ట్యాంక్‌బండ్-సంజీవయ్య పార్క్: హుస్సేన్ సాగర్ పరిసరాల్లో ట్యాంక్‌బండ్ నుంచి సంజీవయ్య పార్కు వరకు కూడా రోప్‌వే నిర్మించే ప్రతిపాదనలు ఉన్నాయి.

ఐటీ కారిడార్: నగరంలోని ఐటీ హబ్ (హైటెక్ సిటీ, గచ్చిబౌలి) ప్రాంతాల్లో కూడా దీని సేవలను వాడుకునే వీలుంది.

అనుమతులు: ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కోసం ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, రక్షణ శాఖల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ల కొరకు హెచ్‌ఎండీఏ ప్రయత్నిస్తోంది.

రోప్‌వే వల్ల కలిగే ప్రయోజనాలు:

సమయం ఆదా:

ఇప్పటికే వారణాసిలో రోప్‌వేలు అందుబాటులో ఉండగా.. అక్కడ రోడ్డు మార్గంలో 45 నిమిషాల నుంచి గంట పట్టే ప్రయాణ సమయం.. ఈ రోప్‌వే ద్వారా కేవలం 16 నిమిషాలకే తగ్గిపోతోంది. ఇదే విధంగా హైదరాబాద్‌లో కూడా 2-3 కిలోమీటర్ల తక్కువ దూర ప్రయాణాలకు ఇది ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

ట్రాఫిక్, వర్షాల కష్టాలకు చెక్:

హైదరాబాద్ నగరంలో నిత్యం ఉండే ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు, వానాకాలంలో రోడ్లపై నిలిచే నీటి వల్ల పడే ఇబ్బందుల నుంచి వాహనదారులకు పూర్తి స్థాయిలో ఉపశమనం లభిస్తుంది.

సామాన్యుడికి అందుబాటులో:

భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూనే.. టికెట్ రేటును సామాన్యులకు అందుబాటు ధరలో ఉంచితే ఈ ప్రాజెక్టు అద్భుతమైన విజయం సాధిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సర్కారు దవాఖానాల ఆవరణలో ప్రైవేటు మెడికల్ షాపుల దందా

హైదరాబాద్, మే 29, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మందులు అందించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, ప్రధాన సర్కారు దవాఖానాల ఆవరణలో ప్రైవేటు మెడికల్ షాపుల దందా యథేచ్ఛగా సాగుతోంది. గాంధీ, ఉస్మానియా, నిమ్స్ వంటి ప్రతిష్టాత్మక ఆసుపత్రులలో టెండర్లు లేకుండానే, లీజు గడువు ముగిసినా పాతవారే దుకాణాలను కొనసాగిస్తుండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. వైద్యారోగ్య శాఖ సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా, రోగులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది.గాంధీ ఆసుపత్రి ఆవరణలో ప్రస్తుతం మూడు ప్రైవేటు మెడికల్ షాపులు నడుస్తున్నాయి. వీటి లీజు గడువు ఎప్పుడో ముగిసిపోయింది. నిబంధనల ప్రకారం ప్రతి రెండు, మూడేళ్లకు కొత్తగా టెండర్లు పిలిచి దుకాణాలను కేటాయించాల్సి ఉండగా.. ఇక్కడ గత పదేళ్లుగా టెండర్లు లేకుండానే పాతవారే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ దుకాణాలకు పదేళ్ల క్రితం నామమాత్రపు అద్దెలను నిర్ణయించారు. ఒక్కో షాపు రోజుకు దాదాపు రూ. లక్ష వరకు వ్యాపారం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వానికి చెల్లించాల్సిన నామమాత్రపు అద్దెలను కూడా సకాలంలో కట్టడం లేదు. ఇలా గాంధీ ఆసుపత్రికి రావాల్సిన అద్దె బకాయిలు సుమారు రూ. 3 కోట్ల వరకు పేరుకుపోవడం గమనార్హం. ఒక్కో దుకాణదారుడి నుండి రూ. లక్షల బకాయిలు ఉన్నా వసూలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు ఏటా రోగుల రద్దీ 20 నుండి 25 శాతం పెరుగుతోంది. దానికి తగ్గట్లుగా బడ్జెట్ నిధుల నుండి మందుల కేటాయింపులు పెరగడం లేదు. ప్రభుత్వం కేవలం 80 శాతం మందులను మాత్రమే సరఫరా చేస్తుండగా, మిగిలిన 20 శాతం అత్యవసర మందులను ఆసుపత్రి బడ్జెట్ నుంచి కొనాల్సి వస్తోందిఅయితే రోగుల సంఖ్యతో పోలిస్తే మందుల సరఫరా తక్కువగా ఉండటం వల్ల, వైద్యులు రాసే అన్ని మందులను ప్రభుత్వ ఫార్మసీలు అందించలేకపోతున్నాయి. వైద్యులు రాసే ఆరు రకాల మందులలో కేవలం నాలుగు లేదా మూడు రకాలు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ఈ కొరతను ప్రైవేటు వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. రోగులు విధిలేని పరిస్థితుల్లో ఆసుపత్రి ఆవరణలోని ప్రైవేటు షాపులను ఆశ్రయించాల్సి వస్తోంది. కొందరు వైద్యులకు, ప్రైవేటు మందుల దుకాణాలకు మధ్య లోపాయికారీ అవగాహన ఉందనే ఆరోపణలు కూడా ఉన్నాయి.నిమ్స్ ఆసుపత్రిలో ప్రైవేటు మెడికల్ షాపుల నిర్వాహకులు మరింత బరితెగిస్తున్నారు. ఇటీవల నిమ్స్‌లో మందులు కొనడానికి వచ్చిన ఒక యువతి కుటుంబ సభ్యులను, తమ షాపులోనే మందులు కొనాలంటూ ప్రైవేటు దుకాణదారులు ఒత్తిడి తెచ్చారు. దీనిపై ఆమె నిలదీయడంతో సదరు వ్యాపారులు వాగ్వాదానికి దిగారు. వైద్యులు రాసిన మందులు కాకుండా, తమకు ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే వేరే కంపెనీల (ఫార్ములా) మందులను రోగులకు అంటగడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిమ్స్‌లోకి రోజువారీగా ప్రైవేటు మందుల కంపెనీల ప్రతినిధుల రద్దీ కూడా ఎక్కువగా ఉంటోంది. హార్మోన్ థెరపీ, క్యాన్సర్ , ఇతర ఖరీదైన మందులను భారీ డిస్కౌంట్లతో ఇస్తామని చెప్తూ రోగులతో నేరుగా మట్లాడుతున్నారని, వీరికి కొందరు వైద్యుల సహకారం కూడా అందుతోందని తెలుస్తోంది.ఈ ప్రైవేటు మెడికల్ దందా , అద్దె బకాయిల వ్యవహారం వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి వెళ్లడంతో, ఆయన వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దుకాణాలను ఖాళీ చేయించేందుకు అధికారులు ప్రయత్నించగా, వ్యాపారులు కోర్టు నుంచి 'స్టే' తెచ్చుకున్నారు. అయితే కోర్టుకు సరైన ఆధారాలు సమర్పించి ఆ స్టేను వెకేట్ చేయించడంలో అధికారులు తీవ్ర జాప్యం వహిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది

# ఎకరం ఏకంగా 237 కోట్లు...

హైదరాబాద్, మే 29, రాయదుర్గం భూములు రికార్డ్ బ్రేక్ చేశాయి. రంగారెడ్డి జిల్లా రాయదుర్గంలో టీజీఐఐసీ భూములు వేలం వేశారు. ఎకరం భూమి రికార్డ్ స్థాయిలో 237 కోట్లు పలికింది. దక్షిణ భారత దేశంలోనే అల్ టైమ్ రికార్డ్ ఇది. సర్వే నంబర్ 83/1 లోని 6 ఎకరాల 29 గుంటల భూమికి వేలం నిర్వహించారు. మొత్తం వేలం విలువ రూ.1490 కోట్లు అని అధికారులు తెలిపారు. ఇక గతేడాది ఇదే ప్రాంతంలో ఎకరం భూమి ధర రూ.177 కోట్లు పలికింది. 7.67 ఎకరాల భూమి వేలం వేయగా ఈ రికార్డ్ ధర పలికింది. 7 ఎకరాలకు మొత్తం 1357.59 కోట్లు ఆదాయం ఆర్జించింది టిజిఐఐసి.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని రాయదుర్గంలో టిజిఐఐసి (తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ) భూములు వేలం వేశారు. టిజిఐఐసి నిర్ణయించిన కనీస ధర 139 కోట్ల రూపాయలు కాగా వేలం ముగిసే సమయానికి అది దాదాపు 237 కోట్లకు చేరింది.సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177 కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై-రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ , అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోని అత్యంత ఖరీదైన ప్రాంతాలతో పోల్చినా, హైదరాబాద్‌లోని ఈ ధర ఇప్పుడు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోనే టాప్ రేంజ్‌లో ఉంది.రాయదుర్గం ప్రాంతానికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. ఇక్కడి భూమి బంగారం కంటే ఎక్కువ విలువైనదిగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వేలం వేసిన 6 ఎకరాల స్థలం హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఓఆర్ఆర్ కు అత్యంత సమీపంలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో కోకాపేట నియోపోలిస్ లో ఎకరం రూ.100 కోట్లు దాటినప్పుడే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ, ఇప్పుడు రాయదుర్గం ఆ రికార్డును ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. ఈ ఒక్క వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్ అగ్రరాజ్యం అమెరికాతో పోటీ పడుతోందంటూ చర్చించుకుంటున్నారు. ఏదేమైనా, ఈ రికార్డు ధర హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్లిందనడంలో సందేహం లేదు.

# అధికారంలోకి వచ్చిన తర్వాత.. పోయిన తర్వాత..

హైదరాబాద్, మే 29, రాజకీయ పార్టీల నాయకులు చేసే కామెంట్లకు ప్రాధాన్యం ఉంటుంది. అస్సలు ఇప్పటి వరకు అధికారంలోకి రాని పార్టీ ఏమైనా చెప్పినా.. ప్రజలు విశ్వసించేందుకు అవకాశం ఉంటుంది. కానీ.. పదేళ్లు, పదిహేనేళ్లు అధికారంలో ఉన్నవారు.. ప్రజలకు చెబుతున్న మాటలు.. ఇస్తున్న వాగ్దానాలను.. ఏమేరకు ప్రజలు విశ్వసిస్తున్నారన్నది సందహమే. తరచుగా మీడియాలోనూఎక్కువగా వినిపించే పేరు. ఇక్కడున్న సంక్లిష్ట రాజకీయాలే దీనికి కారణం. ఎందుకంటే.. నాయకుల కంటే ముందు.. నేడు సోషల్ మీడియా జనాల మధ్యకువెళ్లిపోతోంది. దీంతో ఒకసారి అధికారం వెలగబెట్టిన తర్వాత.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు నాయకులు చేస్తున్న వాగ్దానాలపై జనాలు ఓ కన్నేసి ఉంచుతున్నారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయానికి కారణం.. ఇదే!. 15 ఏళ్లపాటు అధికారంలో ఉన్న మమతా బెనర్జీ.. మహిళలను గాలికి వదిలేశారు. కానీ, ఇటీవల ఎన్నికల్లో వారిని మెప్పించే ప్రయత్నం చేసి.. 1500 నెల నెలా ఇస్తామన్నారు. పేదరికాన్ని కూకటి వేళ్లతో పెకలిస్తామన్నారు. కేంద్రం మెడలు వంచుతామన్నారు. కానీ, ప్రజలు నమ్మలేదు. దీనికి కారణం.. ఈ సూత్రమే తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్‌కు కూడా వర్తిస్తుంది. ఎందుకంటే.. ఎంతైనా తెలంగాణ ప్రజలు కూడా చైతన్యవంతులే కదా!!. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ ఎస్‌కు రైతుల కష్టాలు కనిపించాయా? అంటే.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో సచివాలయానికి కూత వేటు దూరంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిని నాడు సీఎం కేసీఆర్ ఎలా ట్రీట్ చేశారో తెలిసిందే. పోనీ.. ఇంటింటికీ నీటిని ఇచ్చారా? అంటే.. ప్రశ్నార్థకమే. నాడు అధికారంలో ఉన్నప్పుడు రైతులు, నీళ్లు, నియామకాలు.. వంటివి చిన్న సమస్యలుగా మారాయి. కేంద్రంలో చక్రం తిప్పడం, జాతీయ రాజకీయాలు చేయడం.. వంటివి 'పెద్దవి'గా మారాయి. కట్ చేస్తే.. ఇప్పుడు.. చరిత్ర మరిచిన బీఆర్ ఎస్.. ఇంటింటికీ 24 గంటలు నీటిని ఇస్తామని.. రైతులనుకడుపులోపెట్టుకుంటామని చెబుతోంది. మంచిదే..ఈమార్పు కావాల్సిందే. కానీ.. ప్రజలుహర్షిస్తున్నారా? ఒక వేళజనాలు మరిచిపోయినా.. వారికి గుర్తు చేస్తున్న సోషల్ మీడియా ను ఎవరు తుడిచేయగలరు. సో.. చరిత్ర బోధ పడకపోతే.. ప్రజల సమస్యలు పట్టకపోతే.. ఇలానే ఉంటుంది. దీని నుంచి బీఆర్ ఎస్ పాఠాలు నేర్చుకుంటేనే.. భవిత ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు


# కౌన్సిలర్ పద్మ అకాల మృతి బాధాకరం కేటీఆర్



సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్ కాసర్ల పద్మ అకాల మరణం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఉదయం గుండెపోటుతో అకాల మరణం చెందిన కాసర్ల పద్మ భౌతికకాయాన్ని సిరిసిల్లలోని వారి నివాసంలో అయన సందర్శించి, శ్రద్ధాంజలి ఘటించారు. పద్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. కష్టసమయంలో వారి కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని కేటీఆర్ అన్నారు.

## ప్రజలకు త్రాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...

### మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం లో ఏ రోజు నీటి సమస్య ఏర్పడలేదు. ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. నల్లాలకు సరఫరా చేసేందుకు లేని నీరు ట్యాంకర్ల కు ఎలా వస్తున్నాయి? ఒక్కో ట్యాంకర్ నీటికి 4 వేల నుండి 5 వేల రూపాయల వరకు వసూలు చేస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్నారు జూన్ 5 లోగా త్రాగునీటి సమస్య పరిష్కరించకుంటే జల మండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.

ప్రత్యేక ఓటరు సవరణ (సాఎఖీ) కార్యక్రమం నిర్వహణకు సమర్థులైన సిబ్బందిని నియమించాలి. సాఎఖీ కార్యక్రమంపై దేశ వ్యాప్తంగా పలు ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మా పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించేలా నియోజకవర్గాల వారిగా సమావేశాలు నిర్వహిస్తున్నాం. జూన్ 1 నుండి బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని వెల్లడించారు.

## ఉపాధి హామీ కూలీ కష్టాలు

మహబూబాబాద్ ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన మల్యాల శ్రీనివాస్ అనే ఉపాధి హామీ కూలీ కొండగట్టు అంజన్న క్షేత్రానికి వెళ్లి తలనీలాలు సమర్పించుకుని గుండుతో తిరిగి వచ్చారు.ఆ తర్వాత ఎప్పటిలాగే ఉపాధి హామీ పనికి వెళ్లగా, అక్కడి ఫీల్డ్ అసిస్టెంట్ డిజిటల్ హాజరు తీసుకోవడానికి యాప్‌ను ఆన్ చేశారు.అయితే గతంలో జుట్టుతో ఉన్న శ్రీనివాస్ ముఖాన్ని, ఇప్పుడు గుండుతో ఉన్న అతని ముఖాన్ని ఆ యాప్ మ్యాచ్ చేయలేకపోయింది.తలపై జుట్టు లేకపోవడమే యాప్ గుర్తుపట్టకపోవడానికి ప్రధాన కారణమని గమనించిన తోటి ఉపాధి హామీ మహిళా కూలీ సమయస్ఫూర్తితో తన జడను ముందుకు వేసి, శ్రీనివాస్ తలపై జుట్టు ఉన్నట్లుగా అమర్చింది.

## సూర్యకిరణాల తేజస్సులో భక్తులను కటాక్షించిన శ్రీ గోవిందరాజస్వామి

### సూర్యప్రభ వాహనంపై దివ్య మంగళ విహారం

### రాత్రి చంద్రప్రభ వాహనసేవ ,30న రథోత్సవం

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శుక్రవారం ఉదయం శ్రీ గోవిందరాజస్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చి అనుగ్రహించారు. సూర్యభగవానుని తేజస్సును ప్రతిబింబించే ఈ వాహనసేవ భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది.ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు స్వామివారు తిరుమల నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, కేరళ కళాకారుల డ్రమ్స్, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ వైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ గోవిందనామస్మరణతో వీధులను మార్మోగించారు.సూర్యుడు తేజోమయుడు, సకలరోగ నివారకుడు, జగత్తుకు చైతన్యప్రదాతగా పురాణాలు వర్ణిస్తున్నాయి. వర్షాలు, పంటలు, ఓషధులు, జీవజాలం అన్నీ సూర్యుని కరుణాకటాక్షంతోనే అభివృద్ధి చెందుతాయని వేదాలు తెలియజేస్తున్నాయి. అటువంటి సూర్యతేజస్సు స్వరూపుడైన శ్రీమన్నారాయణుడు సూర్యప్రభ వాహనంపై దర్శనమివ్వడం విశేష ఆధ్యాత్మిక సందేశాన్ని అందించింది.అనంతరం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారికి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ వర్సెస్ టిడిపి.



హైదరాబాద్, మే 29, టిడిపి మీద వైసిపికి ద్వేషం ఉంటుంది. భారత రాష్ట్ర సమితికి కూడా కోపం ఉంటుంది. రాజకీయంగా ప్రత్యర్థి పార్టీలకు కచ్చితంగా విభేదాలు ఉంటాయి. దీనిని తప్పుగా చూడాల్సిన అవసరం లేదు. తప్పు పట్టాల్సిన అవసరం అంతకంటే లేదు. కానీ రాజకీయ పార్టీల మీద న్యూట్రల్ గా ఉండే విశ్లేషకులకు కోపం ఉండడమే ఇక్కడ అసలైన ఆశ్చర్యం.. ప్రభుత్వపరంగా.. పార్టీలపరంగా తప్పులు జరిగినప్పుడు విశ్లేషకులు వాటిని ఎత్తి చూపించాలి. అవసరమైతే వారు తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను చెప్పగలగాలి. ఇవి న్యూట్రల్ కోణంలోనే ఉండాలి. అలాకాకుండా వ్యక్తిగత లక్ష్యాలకు అనుగుణంగా విమర్శలు చేస్తేనే విశ్లేషకుల అసలు రంగు బయటపడుతుంది. ఇప్పుడు ప్రొఫెసర్ నాగేశ్వర్ కూడా తన అసలైన రంగును టిడిపి విషయంలో బయటపెట్టుకున్నారు.ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడిన మాటలకు.. ఏపీ పోలీసులు నమోదు చేసిన కేసులకు సంబంధించిన వ్యవహారం రాజకీయాలలో మంట పుట్టిస్తోంది.. దీనిని కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులు తెలంగాణ, ఆంధ్ర వివాదంగా మార్చారు. దీనిని ఆసరాగా చూపించి కొంతమంది కావాలని భావోద్వేగాలు రెచ్చగొట్టి. వాటి ద్వారా చలికాచుకోవాలని భావిస్తున్నారు. వారు మాట్లాడిన మాటలు.. చేస్తున్న ప్రకటనలు విద్వేషాలను రగిలించే విధంగా ఉన్నాయి. ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడిన మాటలు తప్పు.. వాటిని సమర్ధించుకోవడం ఇంకా తప్పు.. పైగా వాటికి ఆంధ్ర తెలంగాణ సెంటిమెంట్ పూయడం మరింత పెద్ద తప్పు.అప్పట్లో వైసిపి పరిపాలన సాగుతున్నప్పుడు రాళ్ల మీద జగన్ తన బొమ్మలు వేసుకున్నాడు. దీనిని తప్పు అని టిడిపి నేతలు ప్రశ్నించారు. ఆ సమయంలో ఒక ఛానల్ లో డిబేట్ కు వెళ్లారు ప్రొఫెసర్ నాగేశ్వర్. ఆ సమయంలో ఆయన ఉల్టా వాదించడం మొదలుపెట్టారు. కరోనా సమయంలో సర్టిఫికెట్ లపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బొమ్మలు వేసుకున్నప్పుడు.. భూములకు పాతే రాళ్ల మీద జగన్ బొమ్మలు వేసుకుంటే తప్పు ఏంటి అని వాదించాడు. హద్దు రాళ్ల మీద బొమ్మలు.. కోవిడ్ సర్టిఫికెట్ మీద నరేంద్ర మోడీ ఫోటోలు ఒకే రకమైనవని ప్రొఫెసర్ నాగేశ్వర్ వాదించడం ఆయన మేధావితనానికి ఒక బలమైన నిదర్శనం. ఇంతకంటే ఎక్కువ దిగజారరు అనుకున్న ప్రతి సందర్భంలోనూ ఆయన దిగజారి నిరూపించుకుంటూనే ఉన్నారని టిడిపి నేతలు అంటున్నారు.నాడు జగన్ బొమ్మల మీద మాట్లాడిన ప్రొఫెసర్ నాగేశ్వర్ మీద టిడిపి నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్ చేశారు. దీనిపై ప్రొఫెసర్ నాగేశ్వర్ నారా లోకేష్ ను వ్యక్తిగతంగా కలిశారు.. సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఆపాలని లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. దానికి లోకేషన్ నుంచి సానుకూల స్పందన రాలేదని తెలుస్తోంది. అప్పట్నుంచి కడుపు మంటతో ప్రొఫెసర్ నాగేశ్వర్ రగిలిపోతున్నారు.. అందువల్లే టిడిపి మీద ఈ స్థాయిలో మండిపడుతున్నారు.ప్రత్యేక హోదా కంటే పెట్టుబడులు.. కేంద్రం ద్వారా వచ్చే నిధుల కోసమే చంద్రబాబు, నారా లోకేష్ పాటు పడుతున్నారు. ప్రత్యేక హోదా వచ్చే అవకాశం లేదని.. ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని చంద్రబాబు.. లోకేష్ కు తెలుసు.. అందువల్లేవారు నిధుల కోసం.. పెట్టుబడుల కోసం తాపత్రయపడుతున్నారు.. అయితే ప్రత్యేక హోదా విషయాన్ని పదేపదే ప్రస్తావించి టిడిపిని ప్రొఫెసర్ నాగేశ్వర్ ఇబ్బంది పెడుతున్నారు.. అందువల్లే టిడిపి నాయకులు ఆయన మీద ఆగ్రహంగా ఉన్నట్టు తెలుస్తోంది.మరోవైపు రైల్వే జోన్ విషయంలో కూడా ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడిన మాటలు టిడిపికి ఇబ్బంది కలిగిస్తున్నాయి.. ఏపీకి రైల్వే జోన్ తెచ్చుకోవడం కష్టమైంది.. అది ఇచ్చిన సరే వేస్ట్ అని నాగేశ్వర్ అనడంతో టిడిపికి ఆ మాటలు ఇబ్బందికరంగా మారాయి. మరోవైపు పదేపదే కేంద్రాన్ని నిలదీయాలని టిడిపికి నాగేశ్వర్ పిలుపునివ్వడం.. దానిని వైసిపి నాయకులు తమ కొనుకూలంగా ప్రచారం చేసుకోవడం.. టిడిపిని ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడటంతో.."దేశం" నాయకుల్లో ఆగ్రహం కలిగిస్తోంది.తాజాగా నాగేశ్వర్ కు అనుకూలంగా హైదరాబాదులో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ క్రాంతి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ఆవేశంగా మాట్లాడారు.. చంద్రబాబు నాయుడిని, పవన్ కళ్యాణ్ ను తెలంగాణలో అడుగుపెట్టనివ్వమని స్పష్టం చేశారు.."జనసేన అధినేతకు డెమోక్రసీ గురించి మాట్లాడే హక్కు లేదు. తెలంగాణ గురించి మాట్లాడే నైతికతలేదు. పూటకు ఒక రంగు మారుస్తాడు. చేగువేరా బొమ్మ పెట్టుకుని గద్దర్ వంటి నాయకుడిని మోసం చేస్తాడు. ఎన్టీఆర్ ను మోసం చేసి.. ఆయన చావు కారణమైన చంద్రబాబుకు సపోర్ట్ చేస్తాడు.. చంద్రబాబు.. పవన్ కళ్యాణ్ జాగ్రత్త.. రజాకార్లను ఉరికించి కొట్టిన గడ్డ ఇది. మీ ఆస్తులు తగలబెట్టడమే కాదు.. మీ అస్తిత్వం కూడా లేకుండా చేస్తాం.. చంద్రబాబు హెరిటేజ్ ను నేటి నుంచి తెలంగాణలో లేకుండా నిషేధిస్తాం".. రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడిన మాటలు ఇవి.. ఇంకా చాలానే ఉన్నాయి.. ఇదంతా చూస్తుంటే ఓ పార్టీ మెప్పుకోసం చేస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది.కొంత మంది జనసేన కార్యకర్తలు కేసులు పెట్టారు. అవేవో ఆంధ్రా ప్రభుత్వం పెట్టినట్లు నాగేశ్వర్ చెప్పడం, తనకు అనుకూల మేధావులు తో కూడా చెప్పించడం, దాన్ని ఎదుర్కోడానికి తనేదో వీరోచిత పోరాటం చేస్తున్నాను అనడం, ప్రాణం పోయినా ప్రశ్నిస్తూనే ఉంటాను లాంటి సినిమా డైలాగ్స్ చెప్పడం?. ఇదంతా తనను తను ఎక్కువగా చేసుక9దానికి చేస్తున్న ప్రయత్నాలు ఎబ్బెట్టుగా ఉన్నాయి.అసలు అరెస్టుల ప్రస్తావన తీసుకొచ్చిందే నాగేశ్వర్. తన శిష్యులు ఎవరో చెప్పారని తను మొదలెడితేనే ఈ అల్లరి అంతా జరుగుతోంది. అస్సలు అటువంటిదేమీ లేదని ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చారు. దాన్ని నాగేశ్వర్, ఇతర మేధావులు, రాజకీయ నాయకులు అసలు పట్టించుకోవడం లేదు. అంతేకాదు వాళ్ళ ధోరణిలో వాళ్ళు ఆవేశపూరిత స్టేట్మెంట్స్ ఇస్తున్నారు. ఇది ఒక వింత అయితే, వాటిని వారించే ప్రయత్నం నాగేశ్వర్ చేయకపోవడం ఇంకా వింతగా ఉంది. ఇవన్నీ చూస్తుంటే ఆయన చర్యలు, మాటలు వెనుక ఉద్దేశ్యాలు ఇంకేవో ఉన్నాయని అనుమానం వస్తోంది.

## శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ, మానసిక ఒత్తిడికి లోనవుతున్న పోలీసు సిబ్బంది కోసం ప్రత్యేక ధ్యాన కార్యక్రమం... .

**జీవనశైలిలో మెడిటేషన్‌ను భాగం చేసుకోవాలని సూచన... .**

**ధ్యానం శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది....**

**మూడురోజుల కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి... .**

**జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**

నంద్యాల జిల్లా పోలీసులు నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ మానసిక ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతతతో తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నంద్యాల పట్టణ కేంద్రంలోని రామకృష్ణ పిజి కాలేజ్ ఆడిటోరియంలో పోలీసు సిబ్బంది కోసం "హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్" (ధ్యాన) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ..24 గంటలు ప్రజల రక్షణ కోసం శ్రమిస్తూ తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న పోలీసులకు ఇటువంటి ధ్యాన మరియు యోగా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ధ్యానాన్ని క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల జీవితంలో ఖచ్చితంగా సానుకూలత (పాజిటివ్‌నెస్) పెరుగుతుందని పేర్కొన్నారు. ఇటీవలి పరిశోధనల ప్రకారం, మెడిటేషన్ ద్వారా మన ఆలోచనా విధానాన్ని (ఝఫ్రనీబీణఫ్టబి ఖతీనీఇవబబ) కూడా సానుకూలంగా మార్చుకోవచ్చని, దీనివల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని,అందరూ తమ దైనందిన జీవితంలో ధ్యానాన్ని ఒక భాగం చేసుకోవాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం. జావళి అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జె. యుగంధర్ బాబు ,రామకృష్ణ పిజి కాలేజ్ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి , హార్ట్ ఫుల్ నెస్ సంస్థకు చెందిన యోగా టీచర్లు మరియు నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ధ్యాన ప్రక్రియలను అభ్యసించారు.

## జూన్ 2,న విజయవాడలో విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి సదస్సు

## - జయప్రదం చేయాలని కార్మిక సంఘాల పిలుపు

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయకపోవడం అన్యాయం**

బద్వేలు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 2వ తేదీన విజయవాడలోని ఎంబికె భవన్‌లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని (సదస్సును) కార్మిక సంఘాలు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం బద్వేల్‌లోని స్థానిక ఎన్జీవో హోమ్ నందు విద్యుత్ శాఖ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నాయబ్ రసూల్, కె.నాగ మల్లయ్య, జిల్లా కార్యదర్శి వి.ప్రసాద్, ఎం.నాగరాజు, మరియు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె. శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు.రెగ్యులరైజేషన్, పిఆర్‌సి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయకపోవడం అన్యాయమని, వెంటనే పిఆర్‌సి ప్రకటించాలని డిమాండ్ చేశారు.కరువు భత్యం (డిఏ) విద్యుత్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.46 వేలు ఇవ్వాలని . వారికి కోటి రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు, ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే అపరిమిత (అన్లిమిటెడ్) మెడికల్ సౌకర్యం కల్పించాలన్నారు.పెండింగ్‌లో ఉన్న ఖాళీ పోస్టులను కాంట్రాక్టు కార్మికుల చేత వెంటనే భర్తీ చేయాలన్నారు . పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి.స్థానిక సమస్యలపై నిరసన:బద్వేల్ సబ్ విఆర్ఓ నందు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలి.జూనియర్ లైన్మెన్‌లకు అసిస్టెంట్ లైన్మెన్లుగా ప్రమోషన్లు కల్పించాలని మైదుకూరు డివిజన్ నందు గత 10 నెలల నుంచి ప్రమోషన్లు కల్పించకపోవడం వల్ల కార్మికులకు ఆర్థికంగా తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు.బద్వేల్ సబ్ డివిజన్ పరిధిలోని సబ్ స్టేషన్‌లో వర్షాకాలంలో వర్షపు నీరు వచ్చి చేరుతోంది. సివిల్ యంత్రాంగం స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు . అలాగే సబ్ డివిజన్ ఆవరణలోని ఖాళీ స్థలంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని కోరారు.విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యల సాధనకై స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 2,న విజయవాడలో జరిగే రాష్ట్రవ్యాప్త సదస్సుకు జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు, కార్మిక సంఘాలు మరియు కుల సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చిన్ని కృష్ణ, సుబ్బారావు, బత్తిన శ్రీనివాసులు, అబ్దుల్ వల్లి, ప్రశాంత్, పిసి కొండయ్య, నరసింహులు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాంబు బెదిరింపు తో హోటల్లో తనిఖీలు

తిరుపతి కపిలతీర్థం రోడ్ లోని రాజ్ పార్క్ హోటల్ కు బాంబు బెదిరింపు రావడంతో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ముమ్మర తనిఖీలు జరిపాయి. అజ్ఞాత వ్యక్తి ఇంటర్నెట్ కాల్ ద్వారా సమాచారం ఇచచారు. అలిపిరి ఇన్చార్జి సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. పేలుడు పదార్థాలు లేదని తేలడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## కరీంనగర్ కోర్టుకి సుబోధ్ సింగ్




కరీంనగర్ సంచలనం సృష్టించిన కరీంనగర్ లోని పీఎంజే జ్యూవెలరీ చోరీ కేసులో.. ప్రధాన సూత్రధారి సుబోధ్ సింగ్ ను కరీంనగర్ పోలీసులు పీటీ వారెంట్ పై తీసుకువచ్చి కోర్టులో హాజరుపరిచారు. ఇప్పటికే పలు దొంగతనాల కేసులలో నిందితుడిగా ఉన్న సుబోధ్ ను బీహార్ పోలీసులు గతంలో అరెస్ట్ చేశారు.. ప్రస్తుతం సుబోధ్ అక్కడ రిమాండ్ ఖైదీ గా జైలులో ఉన్నాడు. అతనే కరీంనగర్ లో దోపిడీకి స్కెచ్ వేసాడు. సుబోధ్ ను కస్టడీకి తీసుకుని విచారించడం ద్వారా చోరికి సంబంధించి మరింత సమాచారం రాబట్టవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## గాలివాన బీభత్సం.. నలుగురు మృతి

కృష్ణా, గుంటూరు,పల్నాడు, విజయవాడలో అర్ధరాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. కృష్ణా జిల్లా కుమ్మరపాలెంలో ఈదురు గాలులకు తాటి చెట్టు కూలడంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు మృతి చెందారు. కృష్ణా జిల్లా లంకపల్లిలో ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్ షాక్‌తో ఇంటర్ విద్యార్థిని మృతి చెందింది. గుంటూరులోని లక్ష్మీపురం, పొన్నూరు రోడ్డులో భారీ ఈదురుగాలులకు చెట్లు, హోర్డింగులు కూలిపోయాయి. విద్యుత్ తీగలు తగిలి విజయవాడ టూటౌన్ హోంగార్డు జానీ మృతి చెందాడు.

## నీటి గుంతలో పడి 5 ఏళ్ల బాలుడు మృతి

కడప నగరం లో బుగ్గవంక పరివాహక ప్రాంతంలో నీటి గుంటలో పడి ఐదేళ్ల బాలుడు మృతి చెందాడు. మృతుడు గుర్రాల గడ్డ వీధికి చెందిన సయ్యద్ యూసఫ్ గా గుర్తించారు. నిర్మాణంలో ఉన్న షామీరియా బ్రిడ్జి క్రింద చేపలు పట్టేందుకు వెళ్లిన బాలుడు నీట మునిగిపోయాడు. విషయం గమనించిన స్థానికులు వెంటనే బాలుడిని బయటకు తీసారు. చికిత్స కోసం రిమ్సుకు తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రియురాలి హత్య కేసులో ప్రియుడు అరెస్టు




ఏలూరు ప్రియురాలి పై అనుమానం పెంచుకున్న ప్రియుడు తన ప్రియురాలిని అత్యంత దారుణంగా హతమార్చిన ఘటనలో నిందితుడిని ఏలూరు పోలీసులు అరెస్ట్ చేశారు. గత నెల 18న అదృశ్యమైన వైశాలినీ అదే ప్రాంతానికి చెందిన ఫ్రాన్సిస్ శౌరి నూజివీడు మండలం పల్లెర్లపూడి గ్రామ సమీపంలో హతమార్చాడు. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిన్న మృతదేహానికి వెలికి తీశారు. హత్యకు పాల్పడిన నిందితుడు ఫ్రాన్సిస్ శౌరి నీ ఏలూరు3టౌన్ పోలీసులుఅరెస్టు చేశారు.అతన్న రిమాండ్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో లో ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్,3టౌన్ సిఐ కోటేశ్వరరావు,ఎస్ ఐ లు అప్పారావు,రాంబాబు పాల్గొన్నారు

## లంకపల్లిలో విషాదంవిద్యుత్ షాక్‌తో ఇంటర్ విద్యార్థిని మృతి....

పమిడిముక్కల మండలం లంకపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది. మంచినీళ్ల కోసం కుళాయి వద్దకు వెళ్లిన ముళ్లపూడి అనిత అనే ఇంటర్ విద్యార్థిని విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం, నిన్న రాత్రి వీచిన ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగిపడి రోడ్డుపై పడ్డాయి. అయితే విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా విద్యుత్ సరఫరా నిలిపివేయకపోవడంతో వైర్లలో కరెంట్ కొనసాగింది.ఈ విషయం తెలియక కుళాయి వద్దకు వెళ్లిన అనితకు తెగిపడి ఉన్న విద్యుత్ వైరు తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయింది.ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలి కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారాయి. స్థానికులు విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

### - కామరాజ్ హరీష్ పండగ పూట హోంగార్డు జానీ మృతి అత్యంత బాధాకరం

### పాలకుల అసమర్థత వల్లే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నరకప్రాయంగా మారింది!?

విజయవాడ: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కొత్తపేటలో కేవలం ఒక చిన్న అకాల వర్షానికే రోడ్లు జలమయమై,విద్యుత్ ఘాతంతో విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు జానీ మరణించడం కూటమి ప్రభుత్వ పరిపాలనా వైఫల్యానికి సజీవ సాక్ష్యమని వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు.పండగ పూట ఒక నిరుపేద ప్రభుత్వ ఉద్యోగి,హోంగార్డు కుటుంబంలో ఈ ప్రభుత్వం నింపిన విషాదం వర్ణనాతీతమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా కామరాజ్ హరీష్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నగర మౌలిక వసతులను పూర్తిగా గాలికి వదిలేసిందని ధ్వజమెత్తారు. "కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిసరాల్లో డ్రైనేజీల పూడికతీత పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లే,స్వల్ప వర్షానికే పోలీస్ స్టేషన్ సైతం నీట మునిగింది.రోడ్లపై నడుము లోతు నీరు చేరడం,ఆ నీటిలోనే విద్యుత్ వైర్లు తెగిపడటం పాలకుల,అధికారుల ఘోర తప్పిదం కాదా?" అని ఆయన ప్రశ్నించారు.గతంలోనూ ఇలాంటి ఘోరాలు జరిగాయి.డ్రైనేజీల పూడికతీత పనులు సక్రమంగా చేయకపోవడం వల్లే రోడ్లపై నీరు నిలిచిపోతోంది.ఆ గుంతల్లో పడి గతంలోనూ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.అయినా ఈ పాలకులకు బుద్ధి రాలేదు వరద వస్తే విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎవరో ఒకరు ప్రాణాలు కోల్పోవాల్సిందేనా? ఇది పాలకుల నిర్లక్ష్యం వల్ల జరిగిన ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే!"? ?పండగ పూట భర్తను కోల్పోయి రోడ్డున పడ్డ హోంగార్డు జానీ కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్ర సానుభూతిని తెలియజేస్తూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ?50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని,అలాగే ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కామరాజ్ హరీష్ కుమార్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ సీపీ తరఫున పెద్ద ఎత్తున ప్రజాపోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# తుగ్గలి ఎంఈఓ గా ప్రవీణ బాధ్యతల స్వీకరణ



తుగ్గలి: తుగ్గలి మండలం నూతన ఎంఈఓ?1 గా ప్రవీణ శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంఈఓ?1 విధులు నిర్వహిస్తున్న మాలతి పత్తికొండ ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించి బదిలీ కావడంతో,ఆలూరు ప్రభుత్వ పాఠశాల యందు ఇంగ్లీష్ ఉపాధ్యాయునిరాలిగా పనిచేస్తున్న ప్రవీణ ను తుగ్గలి ఎంఈఓ?1 నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తుగ్గలి ఎంఈఓ?1 ఎఫ్ఎసిగా శుక్రవారం రోజున ఆమె బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు ఎంఆర్సి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల యందు విద్యాభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తానని,పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆమె తెలియజేశారు.

## సీతాకోక చిలుకల(బటర్ ఫ్లై) పార్క్ ని సందర్శించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీ

ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామం లో జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ శుక్రవారం పర్యటించారు. అధికారులతో కలిసి ఉపాది హామీ పనుల ద్వారా చెరువుల పూడికతీత, నీటి కాలువ మార్గాల ప్రక్షాళన పనులను పర్యవేక్షించారు. పర్యావరణ, భూగర్భ జలాల పరిరక్షణలో రాబోయే సంవత్సర కాలంలో ఎన్టీఆర్ జిల్లా ని అగ్రపథంలో ఉంచే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ఉపాధి హామీ పనుల కూలీల తో కలిసి అల్పాహారం చేసిన కలెక్టర్ తరువాత తలకు తువ్వాలు చుట్టి పార పట్టారు. జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మూలపాడులో భారీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులతో చర్చలు జరిపారు.

# ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి...

## ఈసీఐ మార్గదర్శకాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఓటరు జాబితాను ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా రూపొందించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్ఓ సూపర్వైజర్లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ, ఎన్యూమరేషన్ ఫారాల







పంపిణీ, ఓటర్ల ధృవీకరణ, ఇంటింటి పరిశీలన తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ, అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమయపాలనతో నిర్వహించాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లకు అందజేసిన అనంతరం సంబంధిత బీఎల్ఓలు ప్రతి ఇంటిని కనీసం మూడుసార్లు సందర్శించి, ఓటర్ల నుంచి డిక్లరేషన్ స్వీకరించాలని తెలిపారు.ఎన్యూమరేషన్ ఫారాలు నింపడం, ఓటర్ల వివరాల పరిశీలన, అవసరమైన పత్రాల ధృవీకరణ తదితర అంశాలపై బీఎల్ఓలకు ఈఆర్వోలు సమగ్ర శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, బూత్ లెవల్ ఏజెంట్ల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, సబ్ కలెక్టర్ ఉమాహారతి, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ లో బీఎల్ఏ శిక్షణా కార్యక్రమం ప్రారంభం



హైదరాబాద్ గాంధీ భవన్ (ఇందిరా భవన్)లో ఎస్ఐఆర్, బీఎల్ఏ 2లపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ తదితరులు పాల్గొన్నారు. ఏఐసీసీ శిక్షణ విభాగం నుంచి వచ్చిన నిపుణులు సౌరబ్, నిశాంత్, అనూష మాస్టర్ ట్రైనీలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీలు నియోజకవర్గ స్థాయిలో బీఎల్ఏలకు శిక్షణ ఇవ్వనున్నారు.

మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో సంస్థాగత నిర్మాణాన్ని దేశంలోనే అత్యంత పకడ్బందీగా అమలు చేశాం. 90కి పైగా నియోజకవర్గాల్లో బీఎల్ఏ నియామకాలు పూర్తి చేశాం. జిల్లా, మండల కమిటీల ఏర్పాటు దాదాపు పూర్తి అయ్యింది. ప్రతి ఓటు కీలకం? బీజేపీ కుట్రలను అడ్డుకోవాలి. క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేసి ఓటర్ల హక్కులను కాపాడాలని అన్నారు.

## "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమం

### మూడో దశలో ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి



నంద్యాల శుకరవారం నాడు జు ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తో కలిసి ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. పెన్షన్లు, భూ సమస్యలు, గృహాలు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల వినతులు స్వీకరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడమే "వన్ మంత్ ? ఫోర్ విజిట్" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వెల్లడించారు.

# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

### రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా

### వెంటనే కేసీఆర్ కిట్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్

హుజురాబాద్ హుజురాబాద్లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, డెలివరీ అయిన మహిళలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డెలివరీ అయిన మహిళలకు "కేసీఆర్ కిట్" అందించేవారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని నిలిపివేసిందని విమర్శించారు. వెంటనే కేసీఆర్ కిట్ పథకాన్ని తిరిగి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు.

రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోమని హెచ్చరించిన ఎమ్మెల్యే, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి మరిన్ని ఆధునిక వైద్య పరికరాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సరిపడా వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది రోజుల నుండి నీటి లేక అల్లాడుతున్న గ్రామస్తులు

గోనెగండ్ల మండల పరిధి గంజిహళ్లి గ్రామంలో గత పది రోజుల నుండి తీవ్రంగా నీటి ఎద్దడి సమస్య తీవ్ర రూపం దాల్చింది. నీటి పంపు మరమ్మతులు చేయించడంలో జాప్యం, అక్కడక్కడ పగిలిపోయిన పైపులను మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న సంబంధిత అధికారి, ప్రతి మనిషికి నిద్ర లేచినప్పటి నుండి పడుకునేంతవరకు, నీటితో అవసరం, అలాంటిది నీరే దొరకకపోతే మనిషి పరిస్థితి ఏంటి, గ్రామాలకు సర్పంచులు లేకపోవడంతో, ఎక్కడి సమస్యలు అక్కడే చెత్త కుప్పల పేరు పోయాయి, దర్శనామిస్తున్నాయి.పక్కనే ఉన్న హంద్రీనీవా నుండి గ్రామానికి నీటి సరఫరా చేస్తున్నారు. పగిలిన నీటి పైపులను మరమ్మతులు చేయకుండా, పాడైన నీటి పంపులను మరమ్మతులు చేయించకుండా, గ్రామ పంచాయతీ అధికారి గ్రామంలో నీటి కొరత సృష్టించారని గ్రామస్తులు మండిపడ్డారు. గ్రామంలో నీరు లేక ద్విచక్ర వాహనాలు, ఆటోలలో పొలాల నుండి తెచ్చుకోవాల్సి వస్తుందని, ఇలా ఎన్ని రోజులు ఈ అవస్థలు పడాలని ఆవేదన వ్యక్తం చేసారు. ఎలక్షన్ల ముందు గ్రామానికి త్రాగునీరు, సాగునీరు అందిస్తామని గొప్పలు చెప్పిన నాయకులు, సాగునీరు దేవుని కేరుక గాని గ్రామానికి త్రాగునీరు కల్పించే దుస్థితిలో లేక కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకురాలు మాజీ ఎంపీ బుట్టా రేణుకమ్మ, పార్టీ అధికారంలో లేకున్నా నీటి సమస్య తన దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించిన ఆమె, బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నీటి ట్యాంకర్లతో గ్రామంలో నీటి సరఫరా చేస్తుంది. అధికారంలో ఉన్న కూటమి పార్టీ నాయకులు సమస్య పరిష్కారానికి ముందుకు రావడం లేదు, గ్రామంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న, సమస్యపై దృష్టి సారించని నాయకులు, గ్రామ అభివృద్ధికి ఇలాంటివారు తోడ్పాటు ఇవ్వగలరని,గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.అధికార పార్టీ నాయకులు గ్రామ అభివృద్ధి పై నిర్లక్ష్యం వహిస్తే,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ అసమర్థత పాలకులకు, పాలనకు తగిన బుద్ధి చెబుతామన్నారు. ఇప్పటికైనా మేల్కొని సమస్యకు పరిష్కారం చూపాలని అధికార పార్టీ నాయకులకు డిమాండ్ చేశారు.

# థాయ్‌లాండ్‌లో అంతర్జాతీయ టేక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు




**రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి 29 మే 2026**థాయ్‌లాండ్‌లో మే 29 నుండి జూన్ 1 వరకు అంతర్జాతీయ టేక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇట్టి కార్యక్రమానికి సోమస్‌ఫిట్ వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ రెఫరీ, కోచ్ విజయ్ కుమార్ సోమా మార్గదర్శకత్వంలో ఇండియా తరపున పాల్గొనడానికి 19 మంది సభ్యుల బృందం రాణి సమర విధాత్రి సీపీ దేవి పల్లె, రభ్య వర్మ, కరెన్ శామ్యూల్ వర్గీస్, నైషా పర్మార్, రియా




సాయి సపూర్, వృతి గాడ్బోలే, ఐరా అలీనా అహ్మద్, రియా మిలింద్ మహాజన్, హన్సిక చకిలం, రుహాన్ పర్మార్, ఆరుష్ రెడ్డి నోముల బద్దం, ఆహిల్ అయాన్ అహ్మద్, దర్శ్ పరాఖ్, జతన్ షా, మోహిత్ సాయి పిచికా, వీర్ దేవరకొండ, రోనిట్ విలియమ్స్, కబీర్ దుంబరే, శ్రీయాన్ చకిలంలు మాస్టర్ విశాల్ పర్మార్ నాయకత్వంలో టీమ్ మొత్తం స్పారింగ్, పూమ్సే, స్పీడ్ కిక్, స్పీడ్ పంచ్ మరియు వర్చువల్ టేక్వాండోలలో తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, 83 ఈవెంట్ విభాగాలలో పోటీ పడడానికి, అంతర్జాతీయ తైక్వాండోలో దేశం యొక్క పెరుగుతున్న బలాన్ని ప్రదర్శిస్తుందని, థాయ్‌లాండ్‌లో జరిగే కార్యక్రమంలో విజయవంతం కావాలని మనసా, వాచా ఆకాంక్షిస్తు హెడ్ కోచ్ విజయ్ కుమార్ సోమా, కోచ్ మాస్టర్ రాజు రాజపురం, నిర్వాహకులు, మద్దతుదారులు శ్రేయోభిలాషులు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గేదెల పాలిట శాపంగా మారిన ఇసుక లారీలు అతివేగంతో మృత్యు ఒడిలోకి చేరుతున్న పాడి గేదెలు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 29 2026** ములుగు జిల్లాలోని మండలాలైన ఏటూరు నాగారం మంగపేట తాడ్వాయి పస్రా వాజేడ్ వెంకటాపురం మండలాలలో ఇసుక ర్యాంపులతో. వందలాది పాడి గేదెలు బలైపోతున్నాయి మరోపక్క ఇసుక లారీలతో అతివేగం నియంత్రించలేక మనసులు కూడా మరణించిన పరిస్థితులు ములుగు జిల్లాలో కనబడుతున్నాయి ముఖ్యంగా ఇసుక లారీలు అతివేగంగా ప్రయాణిస్తూ రోడ్డుపై ప్రయాణిస్తున్న గేదలు మనుషులు మరే ఇతర జంతువులు రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన లారీల వేగాన్ని నియంత్రించే క్రమంలో ఇలాంటి ప్రమాదాలు జరుగుతూ ఇటు మనుషుల ప్రాణాలు అటు జీవుల ప్రాణాలు తీస్తున్నారు దీనికంతటికి కారణం పోలీస్ అధికారుల నిర్లక్ష్య వైఖరితో జరుగుతున్నట్లు సమాచారం అందుతుంది లారీల డ్రైవర్స్ మద్యం మత్తులో లారీలను నడుపుతూ అతివేగాన్ని నియంత్రించలేక ఇలాంటి సంఘటనలు పునరావృత్తమవుతున్నాయని తక్షణమే పోలీస్ అధికారులు చర్యలు తీసుకొని మద్యం మత్తులో ఇసుక లారీలను నడుపుతున్న డ్రైవర్స్ ను అదుపులోకి తీసుకొని అట్టి వారి పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను ఇటు జీవుల ప్రాణాలను కాపాడవలసిందిగా ప్రజలు పోలీస్ అధికారులు కోరుచున్నారు

# బుట్టాయిగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మి దేవర గుడికి స్లాబ్ వేపిస్తున్న సర్పంచ్ జాడి రాంబాబు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి 29:05:2025**కన్నాయిగూడెం కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో గత అరునెలల క్రింద సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం మంత్రివర్యులు సీతక్క గారి చొరవతో బుట్టాయిగూడెం ఎస్టీ కాలనీలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మి దేవర గుడి నూతన గుడి కోసం మంత్రి సీతక్క గారి చొరవతో రూ "5 లక్షలతో నూతన గుడిని కట్టడం జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు గుడి స్లాబ్ వేయడం ప్రారంభించరు

బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు టెంకాయ కొట్టి స్లాబ్ పనులను ప్రారంభించారు

అలాగే గ్రామ నాయకులు వార్డు సభ్యులు గుడి పూజారులు మరియు గ్రామ యువకులు పాల్గొని టెంకాయ కొట్టి స్లాబ్ పనులను ప్రారంభించారు...

సర్పంచ్ జాడి రాంబాబు మాట్లాడుతూ నేను బుట్టాయిగూడెం కోసం ఎటువంటి సేవా అయినా చేయడానికైనా సిద్ధంగా ఉన్నా నా ఊరు అభివృద్ధి చేయడమే నా లక్ష్యం బుట్టాయిగూడెం ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా పార్టీలకు అతీతంగా నా దగ్గరకు తీసుకురండి నా వంతు కృషి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నా రోడ్లు కానీ డ్రైనేజ్ కానీ, విద్యార్థుల చదువుల స్కూల్ విషం కానీ, గుడులు మరియు హాస్పిటల్ సమస్యలు ఊరిలో త్రాగునిరు సమస్యలు బుట్టాయిగూడెం అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నా అని అన్నారు

ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, వార్డు మెంబెర్ సునార్కని ఆనందరావు,బీసీ జేఏసీ అధ్యక్షులు ముదురుకొల్లా బిక్షపతి, మండల యూత్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్,యూత్ నాయకులు జాడి నరేష్, జాడి రాజు భీమని నరేష్, గుంటి రాజు, మారగోని కిష్టయ్య,గ్రామ నాయకులు అసరెల్లి సమ్మయ్య, జనగాం నారాయణ, సునార్కని విజయ్,రాజు ముత్తేస్,నాగరాజు రఘుబాబు,మహిళ నాయకురాలు సునార్కని చిలుక,మరియు గ్రామ పెద్దలు లక్ష్మి దేవర గుడి పూజారులు, ఆలయం కమిటీ సిబ్బంది మరియు గుడి మేస్త్రిలు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలి :: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 29 2026 ములుగు**ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఇంచార్జ్ ఆర్డిఓ ప్రతాప్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా ఉంటాయని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఏ ఈ ఆర్ ఓ లు, బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, ఎలక్షన్ తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం పటిష్టచర్యలు -- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 29:**దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులలో బాధితులకు 2 బిహెచ్ కె ఇల్లు కేటాయించి అందించే నిర్ణయం తీసుకోవడం గర్వకారణమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 25వ తేదిన తహాసీల్దార్లు తప్పనిసరిగా సివిల్ రైట్స్ డే సమావేశాన్ని నిర్వహించాలన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులకు సంబంధించి కుల ధృవీకరణ పత్రాలను త్వరిగతిన జారీ చేయాలన్నారు. పోలీసు శాఖ వారు పెండింగ్ కేసుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని తద్వారా కమీషన్ వారికి పురోగతి కనిపిస్తుందన్నారు. మన జిల్లాలో ఒకరే పిపి ఉండడం వల్ల వారి అభిప్రాయానికి ఎక్కువ సమయం పడుతుందని మరొక పిపిని నిర్ణయించడానికి కమీషన్ వారు డివిఎంసి కమిటీ ద్వారా తగిన చొరవ తీసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. తప్పనిసరిగా మూడు నెలలకొకసారి డివిజన్ స్థాయిలో నిర్వహించి పెండింగ్ కేసులను క్లియర్ చేయాలన్నారు. సఫాయి కర్మచారిల గురించి ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. సఫాయి కర్మచారిలకు అందించే పిపిఈ కిట్, ప్రొటెక్టివ్ కిట్లను క్రమం తప్పకుండా అందించేందుకు మున్సిపల్ కమీషనర్లు, జోనల్ కమీషనర్లకు కలెక్టర్ ద్వారా లేఖలు అందజేస్తామన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతంరిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఈఓ ను ఆదేశించారు. అంతకు ముందుగా గతంలో నిర్వహించిన డివిఎంసి సమావేశంలోని మినిట్స్ ప్రకారం పెండింగ్ కేసుల వివరాలను పోలీసు,రెవెన్యూ, సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షించారు.

ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు జిల్లా శంకర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టి కమీషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను దత్తత తీసుకుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులలో బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం వెంటనే అందించేలా చర్యలు తీసుకోవలన్నారు. ఈ కేసులలో కుల ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా చూడాలన్నారు. కేసుల పెండింగ్, పురోగతి పై పోలీసు శాఖల అధికారులతో వివరాలు అడిగి తెలుసుకొని పెండింగ్ కేసులకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. క్లిష్టమైన సమస్యలు ఉన్నట్లయితే కమీషన్ దృష్టికి తీసుకువస్తే తమ వంతు సహాకారం అందించి ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ఇటీవల అద్రాస్పల్లీలో జరిగిన శ్రీరామ నవమి కళ్యాణకార్యక్రమంలో కొందరు దళితులకు ఆలయ ప్రవేశం కల్పించడక పోవడం వంటి సంఘటనలు జరిగాయని, కమీషన్ హజరై ఇరువర్గాల ప్రజలతో మాట్లాడి ఒకరినొకరు గౌరవించుకొని పండుగలు సంప్రదాయ పద్దతిలో జరుగుపుకోవాలని నిర్ణయించి, ముగ్గురి పై నమోదు చేసిన అట్రాసిటి కేసులను కూడా వెనక్కు తీసుకునేలా చేసామని ఇందులో పోలీసు వారి పాత్ర ప్రధానమైనదన్నారు. ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్) -- పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ – – పీవోఏ) చట్టాలను ఖచ్చితంగా అమలయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అందుకే సివిల్ రైట్ డేను ప్రత్యేకంగా నిర్వహించి అమలు జరిగేలా చూడాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులపై విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈరోజు జరిగిన సమావేశ మినిట్స్ ను తదుపరి నిర్వహించే సమావేశానికి పోలీసులు, వివిధ శాఖల అధికారులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బాధితులకు 2 బిహెచ్ కె ఇళ్లతోపాటు అదనంగా ఉపాధి, పెన్షన్ కూడా అందించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు సహాకరించాలన్నారు.

డివిఎంసి సభ్యులు తమ దృష్టికి వచ్చిన ఎస్సీ ఎస్టీల సమస్యలను తెలుపగా అదనపు కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు తగు సూచనలు జారీ చేసారు.

ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులురాంబాబు నాయక్, డివిఎంసి సభ్యులు, డిఆర్ఓ మాలతి, ఆర్డిఓలు రాజేష్ కుమార్, శ్యాంప్రకాష్, పోలీసు ఉన్నత అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు కుటుంబాల భాగస్వామ్యం అవసరం

### అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల ఎదుగుదలపై నిరంతర పర్యవేక్షణ

### గర్భధారణ నుంచి రెండేళ్ల వరకు ప్రత్యేక శ్రద్ధ అవసరం -- జిల్లా సంక్షేమ అధికారి శారద

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 29:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో ప్రజా ప్రభుత్వం కార్యక్రమం మరియు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 29-మే-2026 రోజున శుక్రవారం రోజున కుత్బుల్లాపూర్ ప్రాజెక్టులో గల బాపూజీ నగర్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్, జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, గర్భిణి అయిన నుండి ఆ బిడ్డకి 2 సంవత్సరాల తొలి 1000 రోజులు - బంగారు భవిష్యత్తుకు పునాది అన్నారు, గర్భధారణ నుండి 2 సంవత్సరాల వరకు పిల్లలు సమగ్ర సమగ్ర అభివృద్ధికి మన అందరి బాధ్యత అని వారు అన్నారు, "ప్రారంభ బాల్య సంరక్షణ మరియు అభివృద్ధి (జుజణ)"





కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా 1000 రోజుల బాలల సంరక్షణ, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ మరియు పిల్లల సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పిస్తున్నాము,
ఈ కార్యక్రమాలలో భాగంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు ఆరోగ్యకరమైన ఆహారం, పరిశుభ్రత, మానసిక మరియు శారీరక అభివృద్ధి అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుంది.
అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించడంతో పాటు, తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు అందించబడతాయి.

అలాగే, ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార ప్రదర్శనలు, తల్లిదండ్రుల సమావేశాలు, పిల్లల ఆటల కార్యక్రమాలు మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుచున్నాము. పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన 6 ముఖ్య అంశాలైన పోషణ, ఆరోగ్యం, ప్రారంభ విద్య మరియు నేర్చుకోవడం, స్పందనాత్మక శిశు సంరక్షణ, భద్రత మరియు రక్షణ, తల్లిదండ్రుల శ్రేయస్సు గురించి చెప్పారు.

అదేవిధంగా గర్భిణీలు మరియు బాలింతలకు పోషకాహారం తీసుకోవడం, తల్లిపాల ప్రాధాన్యత, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణ, స్పందనాత్మక పేరెంటింగ్, ఆటల ద్వారా నేర్చుకోవడం, బాలామృతం వినియోగం మరియు హోమ్ విజిట్స్ ద్వారా అందించే సేవలపై అవగాహన కల్పిస్తున్నాము. పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం ప్రారంభ బాల్య అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్స్, పిల్లల తల్లులు, గర్భిణీలు, బాలింతలు, 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లల తల్లులు పాల్గొన్నారు. జిల్లాలో వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించడం జరిగింది.

## విలేకరిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేత



**జహీరాబాద్ మే 29 ప్రజాబలం ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా మనూర్ మండల పరిధిలోని అతిమ్యాల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మహేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. వార్త సేకరణకు వెళ్లిన రిపోర్టర్ రాములుపై మార్చి 17న ఉపాధ్యాయుడు దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనలో సహకరించిన గ్రామస్థులపైనా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్‌కు ఉమ్మడి మెదక్ జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు రాపాక విజయరాజు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులపై దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వెంట తెలంగాణ ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దత్తు రెడ్డి, జర్నలిస్టు సాయిలు ఉన్నారు.

# రాత్రివేళలో పాల్పడే దొంగల అరెస్టు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 29 మంగపేట** ములుగు జిల్లా మంగపేట లో రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడిన ఎనిమిది మంది దొంగలను అరెస్టు చూపించిన సీఐ
వారి నుండి వెండి బంగారం ద్విచక్ర వాహనాలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు. ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ తెలిపారు
శుక్రవారం మంగపేట పోలీస్ స్టేషన్లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఇట్టి విషయాలను తెలియజేశారు మంగపేట మండలంలోని గ్రామాలలో రాత్రి వేళలో దొంగతనాల పాల్పడుతూ ఇంట్లో ఎవరూ లేని సమయాన ఇలాంటి కార్యక్రమాలు పాల్పడుతూ ప్రజల భయాందోళన గురిచేస్తున్న దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిసమాచారం తెలుసుకొని అరెస్టు చేసి రిమాండ్ పంపుతున్నట్లు తెలిపారు

### ముద్దం నరసింహ స్వామికి 'గౌతమ బుద్ధ సేవారత్న' అవార్డు

హైదరాబాద్: ఏఐ పుస్తకాల రచయిత, ప్రముఖ జర్నలిస్టు ముద్దం నరసింహ స్వామికి ప్రతిష్టాత్మక 'గౌతమ బుద్ధ సేవారత్న అవార్డు' ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరిగిన ఎ౦ఃఓచిం 5వ వార్షికోత్సవ వేడుకల్లో ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, గోపా అధ్యక్షుడు బండి సాయన్న తదితర ప్రముఖులు హాజరయ్యారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ మీడియా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, సమాజానికి తనవంతు సహకారం అందిస్తున్నందుకు ముద్దం నరసింహ స్వామిని వేదికపై ఘనంగా సత్కరించారు.

# బాల్య వివాహాలు బాలల అభివృద్ధికి గొడ్డలిపెట్టు.

### ఏజెన్సీ ఏరియాలో 100 శాతం బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కట్టుబడి ఉండాలి.

### పుత్తడి బొమ్మకు పుస్తెలు కాదు, పుస్తకాలు కావాలి,

### బాల్య వివాహాల నిర్మూలనకుఅందరూ సహకరించాలి.

### జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి ఈ పి ప్రేమలత.

**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 29** ఐటీడీఏ99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో "బాల్య వివాహం -- బతుకు ఆగం" నినాదంతో బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం ఐ టి డి ఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో వివాహాల నిర్వాహకులకు






ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.
జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో సమ్మక్క సారక్క. తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు ఢ వెంకటాపురం మండలాలకు చెందిన పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, ఫ్లెక్సీ లు ముద్రించేవారు, క్యాటరింగ్ మరియు బ్యాండ్ మేళం నిర్వాహకులు తదితరులతో పాల్గొన్నారు.
ఈ అవగాహన సదస్సుకు ఐటీడీఏ అదనపు ప్రాజెక్టు అధికారి శ్రీ కుమ్రశీ నాగో రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా అదనపు ప్రాజెక్టు అధికారి శ్రీ కుమ్రశీ నాగో రావు మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల అభివృద్ధికి గొడ్డలిపెట్టు అని, బాల్య వివాహాలను అరికడితేనే బాల బాలికల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని, ఏజెన్సీ ఏరియాలో 100 శాతం బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కట్టుబడి ఉండాలని, తద్వారా అందరూ కలిసి సమిష్టిగా ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అదనపు ప్రాజెక్టు అధికారి శ్రీ కుమ్రశీ నాగో రావు అన్నారు.
బాల్య వివాహాల సమాచారం ముందుగా తెలిసే అవకాశం పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు మొదలగువారికి ఎక్కువగా ఉంటుందని, వారు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బాల్య వివాహాలను అడ్డుకోవాలని సూచించారు.
గ్రామీణ ప్రాంతాల్లో సమాచారం ముందుగానే తెలిసే అవకాశం ఉన్నందున ప్రజల సహకారం ఉంటే జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
బాలికల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, కుటుంబ పరమైన దుష్ప్రభావాలను వివరించారు. బాల్య వివాహాలు ఒక్క వర్గానికే పరిమితం కావని, అన్ని వర్గాల్లోనూ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనలో వయస్సు నిర్ధారణ అత్యంత కీలకమని, వివాహాల నిర్వహణకు ముందు వయస్సు నిర్ధారణ పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.
జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ బాల్య వివాహ నిరోధక చట్టం--2006 పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిర్వహించినా, సహకరించినా, ప్రోత్సహించినా సదరు భాధ్యులకు 2 సం.లో వరకు జైలు శిక్ష, 1 లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వివరించారు. వరుడిపై నేరం ఆధారంగా పి ఓ సి ఎస్ ఓ కేసు కూడా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. చివరగా బాల్య వివాహ నిరోధక అధికారుల బాధ్యతలు, చట్టపరమైన నిబంధనలు తదితర అంశాలను వివరించారు.
ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్ది, బాలలకు స్నేహపూర్వకంగా మార్చుటకు అంతా కట్టుబడి ఉంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత ప్రతిజ్ఞ చేయించారు.
అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నవారికి బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన వాల్ పోస్టర్లు, కర పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిడిపిఓ కె ముత్తమ్మ, ఆరు మండలాల నుండి బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీలు గా ఎంపిక చేసిన గ్రామపంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులు, విసిపిసి కన్వీనర్లు అయినా అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది కృష్ణవేణి, హరికృష్ణ, సంజీవ, సుమన్, జ్యోతి, రాజు, నరేష్, డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, ఆరు మండలాల నుండి వచ్చిన పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, ఫ్లెక్సీ లు ముద్రించేవారు, క్యాటరింగ్ మరియు బ్యాండ్ మేళం నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా వరి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 29:** జిల్లాలోని మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సుగుణా బాయి,జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, మరియు డిప్యూటీ తహసీల్దార్ భిక్షం తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రంలోని సౌకర్యాలను, ధాన్యం నాణ్యతను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకాలు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు, కేంద్రానికి ధాన్యం తెచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని, తూకం వేసే ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. తూకం పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా (రవాణా) చర్యలు తీసుకోవాలని సూచించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర రైతులకు దక్కేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిబంధనల ప్రకారం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# బీబీపేట మండలంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం బీబీపేట మండలంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన ధాన్యం నాణ్యత, తూకం విధానం, హమాలీ సౌకర్యాలు, రవాణా ఏర్పాట్లపై ఆరా తీశారు.

అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను



ఆదేశించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, అవసరమైన రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

కేంద్రంలో ధాన్యం నిల్వ విధానం, ఆన్‌లైన్ నమోదు, టోకెన్ వ్యవస్థ, చెల్లింపుల వివరాలను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు తీసుకొచ్చిన ప్రతి ధాన్యపు గింజకు సరైన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, DM శ్రీకాంత్ dco రామ్ మోహన్, సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది

# కోరపల్లి గ్రామంలో గల ఎల్లమ్మ తల్లి ఆలయంలో చోరీ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మే 29**జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గల ఎల్లమ్మ తల్లి దేవాలయంలో గుర్తుతెలియని దుండగులు ఆలయ హుండీని పగలగొట్టి అందులో ఉన్న సుమారు 20వేల రూపాయల నగదు తో పాటు భక్తులు సమర్పించిన కానుకలను దొంగిలించుకొని పోయారు. గత నాలుగు సంవత్సరాల నుండి భక్తులు సమర్పించిన కానుకలు హుండీలోనే



ఉన్నాయని అప్పటినుండి హుండీని లెక్కించడం చేయలేదని పెద్ద మొత్తంలో దొంగతనం జరిగినట్లు గౌడ కులస్తులు తెలిపారు. గతంలో ఇదే మాదిరిగా వీణవంక మండలంలోని కొండపాక గ్రామం తో పాటు పలు గ్రామాలలో చివరన ఉన్న ఎల్లమ్మ తల్లి దేవాలయాలలో చోరీలు జరగడం జరిగిందని గౌడ కులస్తులు తెలిపారు.

# ధాన్యం కొనుగోల్లను పరిశీలించిన ఆవుల రాజిరెడ్డి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 28 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :**నర్సాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి సేకరించిన ధాన్యానికి సరిపడ గోదాంలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, వెల్దుర్తి మండలం లోని మంగళపర్తి, కుకునూరు, (పిఎసిఎస్ ) గోదాములను అలాగే ప్రైవేటు గోదాములు, రైతు వేదికలను, సందర్శించి ధాన్యం



కొనుగోళ్లకు వాటిని కేటాయించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన ధాన్యం, వర్షాలకు తడవకుండా వెంటనే గోదాములలో నిల్వ చేసి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. అందుబాటులో ఉన్న గోదాములను ధాన్యం కొనుగోళ్ల కోసం వినియోగించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని,సూచించారుఈ కార్యక్రమంలో (డి సి ఎస్ ఓ ) (డి ఎం, ఆర్ ఐ) కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లి బిడ్డ సంరక్షణకు 1000 రోజుల ప్రాముఖ్యత



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 29 2026 ములుగు** ములుగు జిల్లా కేంద్రంలోని గొల్లవాడ అంగన్వాడి కేంద్రంలో కే శిరీష సిడిపిఓ ములుగు వారి మరియు కౌన్సిలర్ కూనల భరత్ గారి ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది సిడిపిఓ శిరీష మాట్లాడుతూ గర్భిణీ నుండి రెండు సంవత్సరాలు పిల్లల అభివృద్ధి మైలురాళ్లు గృహిణి గర్భం దాల్చిన తర్వాత కడుపులో బిడ్డ ఎదుగుదలను ప్రతినెల బరువు చూస్తూ రక్త పరీక్షలు చేయించడం సమపాలలో ఆహారం తీసుకోవడం బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించడం పాలు పసుపు రంగులో ఉంటే ముర్రుపాలు పట్టించాలని బీసీజీ టీకా వేయించాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే బిడ్డకు పట్టించాలని ఆరు నెలల తర్వాత ఏడవ నెల నుండి తొమ్మిదో నెల వరకు అనుబంధ ఆహారం లిక్విడ్ గా ఇస్తూ 9 నెలల నుండి ఘన రూపం గా ఆహార పదార్థాలను అన్ని రకాలుగా ఇస్తూ ఉండాలని బిడ్డ ఎదుగుదల పుట్టినప్పటినుంచి మూడు నెలల వరకు పిల్లల తల్లిదండ్రులను గమనించడం వారు వారి స్వరానికి స్పందించడం వస్తువులను చేతులతో తాకడం పట్టుకోవడం తలను అటు ఇటు తిప్పడం 3 నుండి 6 నెలల పిల్లలు బోర్ల పడడం చేతుల నుండి లేవడానికి వస్తువుల కదిలికలను గమనించడం ఈడవ నెల నుంచి తొమ్మిది నెలల పిల్లలు సొంతంగా కూర్చోవడానికి ప్రయత్నించడం సంవత్సరం పిల్లలు లేచి నిలబడడానికి ప్రయత్నించడం రెండు సంవత్సరాలు వచ్చేసరికి పిల్లలు సొంతంగా నడుస్తూ చేతులతో బొమ్మలు పట్టుకోవడం ఆటలు ఆడడం మనం చేసే పనులను వారు గమనించడం వారు చేయడానికి ప్రయత్నించడం అని ఏదైనా స్వయంగా తినడానికి కూడా ప్రయత్నిస్తారని ఇది 1000 రోజుల ప్రణాళికని తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో లోకల్ అంగన్వాడీ టీచర్స్ జే విజయలక్ష్మి ఏ లక్ష్మీకాంతమ్మ ఏం సుభద్ర ఏ సుగుణ హేమలత ఎం మాధవి, ఏం వీరలక్ష్మి శ్యామల తదితరులు అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పిల్లల తల్లిదండ్రులు గర్భిణీలు పాల్గొన్నారు

# ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం



మెదక్ మే 29 ;శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో మెదక్ లోని బోరంచమ్మ, సరస్వతి మాత దేవాలయ ప్రాంగణము లో శ్రీ పార్శ్యం రత్న , మంజుల స్నేహ బృందం పర్యవేక్షణలో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు



పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప, దీప ,నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో సుమారు 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నవని మరియు ఆసక్తి గల మహిళా బృందం వారు 9948332032 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. ఈ కార్యక్రమ నిర్వాహకులు లక్ష్మీ సౌభాగ్యవతి పార్శ్యం రత్న మాట్లాడుతూ అధిక మాసంలో ఏకాదశి తిథి రోజు శివార్చన పార్థివలింగార్చన చేయడం , చేయించడం మిక్కిలి ఆనందం కలగజేసిందని అన్నారు. బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ ను నిర్వాహకులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. దేవాలయ పరిసర కాలిని వాసులు మరియు దేవాలయ ఆలయ ప్రధాన అర్చకులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా అన్నదానము కార్యక్రమం నిర్వహించారు.

# దుర్గం చెరువులో గుర్తుతెలియని మహిళా శవం లభ్యం



**మాదాపూర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )** శుక్రవారం రోజు అనగా తేదీ 29-05- 2026 నాడు ఉదయం అందాజా 11:00 గంటల ప్రాంతంలో ఒక గుర్తు తెలియని మహిళ వయస్సు అందాజా 25 సంవ త్సరాల నుండి 30 సంవత్సరాలు దుర్గం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్ప డిందని సమాచారం రాగా, వెంటనే పోలీసు వారు వెళ్లి హైడ్రా సహాయంతో దుర్గం చెరువు నీటిలో వెతుకగా ఒక గుర్తు తెలియని మహిళ దుర్గం చెరువు లో పడి చనిపోయి ఉన్నది. మృతురాలి ని పరిశీలించగా, వయస్సు అందాజా 25 సం”రాల నుండి 30 సంవత్సరాల లోపు ఉన్నది. ఈమె చామన చాయ రంగు కలిగి ఉండి, నలుపు రంగు వెంట్రుకలు కలవు, నలుపు రంగు చుడిదార్, క్రీమ్ కలర్ లెగ్గిన్ ధరించి ఉన్నది. ఇట్టి మహిళా గురించి ఏదైనా ఆచూకీ తెలిసినచో వెంటనె మాదాపూర్ పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 8712663109,కు లేదా శ్రీ.డి. కృష్ణ మోహన్ ఎస్ హెచ్ ఓ మాధా పూర్ సెల్ నెంబర్ 8712663 100 మొబైల్ నెంబర్ లకు తెలియ జేయవలసిందిగా విజ్ఞప్తి.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com